18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 14 జనవరి 2025 | పేజీలు 12





## ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తాడిపత్రి పరిధిలో విస్తృత పర్యటన

**తాడిపత్రిలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని, శ్రీ చింతల వెంకటరమణ స్వామి వారిని దర్శించుకున్న ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్..**

**తాడిపత్రి మున్సిపల్ కార్యాలయం తనిఖీ.. చుక్కలూరు వద్దనున్న సిద్ధార్థ కోల్డ్ స్టోరేజ్ పరిశీలన..**

**పుట్లూరు మండలం ఏ.కొండాపురం గ్రామం వద్ద దానిమ్మ తోటలను, చామంతి తోటలను పరిశీలించిన ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్..**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి ఐ.ఏ.ఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ విస్తృతంగా పర్యటించారు. సోమవారం తాడిపత్రి పట్టణంలోని ప్రాచీన ఆలయమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి ఐ.ఏ.ఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తదితరులు సందర్శించారు. ఆలయ అర్చకులు

మిగతా 4లో

## తాడిపత్రి మున్సిపాలిటీ
# నిర్వహణ అద్భుతం

**దేశంలోనే మున్సిపాలిటీలకు ఆదర్శం**

**తాడిపత్రి మున్సిపాలిటీని సందర్శించిన శ్రీరామ్ తరనికంటి లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఫర్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీరామ్ తరనికంటి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.**

**భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా తీర్చిదిద్దిన జేసీ ప్రభాకర్ రెడ్డిని ప్రత్యేకంగా కొనియాడారు**





**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని తాడిపత్రి మున్సిపాలిటీ నిర్వహణ దేశానికే ఆదర్శమని మున్సిపాలిటీ కార్యాలయం పట్టణ నిర్వహణ అద్భుతమని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ ముస్సోరి డైరెక్టర్ శ్రీరామ్ తరానికంటి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రత్యేకంగా కొనియాడారు. సోమవారం తాడిపత్రి పట్టణంలోని మున్సిపాలిటీని కార్యాలయాన్ని పట్టణ వీధులను వారు పరిశీలించారు. దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డిని ప్రత్యేకంగా వారు అభినందించారు.

మిగతా 4లో




**ఆసుపత్రిలో మరోసారి చెలరేగిన**
# సైబర్ నేరగాళ్లు

**ఆసుపత్రిలోనే తిష్ట వేసిన దుండగుడు**

**ఎంతో సులువుగా విభాగంలో చార్జింగ్ పెట్టుకుని ఏకంగా బెడ్ పై పడుకొని అక్కడి రోగులను హితబోధ కూడా చేస్తున్నాడు**

**కనీసం చీమకట్టినట్టైనా అధికారులలో చలనం లేదు**

**కథనాలకు కూడా స్పందించని దౌర్భాగ్య పరిస్థితి**

**సూర్య దినపత్రిక హెచ్చరించిన నిర్లక్ష్యం**

**ఏకంగా 15000 ఉడాయించిన వైనం**

**ఆసుపత్రి వర్గాల నిర్లక్ష్యంపై రోగుల తీవ్ర అసంతృప్తి**

**కనీసం స్పందించని ఉన్నతాధికారులు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఓ విభాగంలో సైబర్ నేరగాళు మరోసారి తన పంజాను విసిరారు. ఆసుపత్రిలో దొంగలు పడుతున్నారు మహాప్రభు కొంచెం దృష్టి పెట్టండి అని

మిగతా 3లో

# ధర్మవరంలో మిన్నంటిన సంక్రాంతి శోభ



**ఘనంగా భోగివేడుకలు**

**గంగిరెద్దుల విన్యాసాలను తిలకిస్తున్న మంత్రి**

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరంలో సంక్రాంతి శోభ మిన్నంటింది.రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ ఆద్వర్యంలో సంబరాల సంక్రాంతి వేడుకలు అంబరాన్ని అంటాయి. ఎప్పుడు ఎన్నడూ లేనివిధంగా కోస్తా తరహాలో వివిధ సంక్రాంతి కార్యక్రమాలు నిర్వహించడంతో అటు భక్తులను ఇటు పట్టణ వాసులను ఆకట్టుకుంది. సోమవారం తెల్లవారుజామున మంత్రిసత్యకుమార్ యాదవ్ ను ఆర్డిఓ మహేష్,మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ బొకేలతో స్వాగతం పలికారు మంత్రి సత్య కుమార్ యాదవ్,జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకంమధుసూదన్రెడ్డిలు సాంప్రదాయ బద్ధంగా పంచ కట్టి ఎడ్ల బండి పై ప్రదర్శన చేస్తూ కాలేజీ గ్రౌండ్ వద్దకు చేరుకుని భోగిమంటలు వెలిగించి వేడుకలను ప్రారంభించారు.అనంతరం వివిధ రకాల ఆటలపోటీలు, సంక్రాంతి ముగ్గుల పోటీలు, కబడ్డీ, కోడిపందెలు, గంగిరెద్దు, హరిదాసు తదితర వాటిని తిలకించారు. ముగ్గులపోటీలలో గెలుపొందిన సాయిసుష్మకు ప్రథమ బహుమతి రూ.25వేలు, స్వాతి ద్వితీయబహుమతి రూ.15వేలు, తృతియ బహుమతి ప్రసన్నలక్ష్మికి రూ.10వేలు నగదును మంత్రి అందజేశారు. అనంతరం కబడ్డీ పోటీలు నిర్వహించగా ఇందులో 8జట్లు పాల్గొన్నాయి. ఆర్డీటీ అనంతపురం, ఆర్డీటీ ధర్మవరం, కర్నూల్, కెఎస్ఆర్ కాలేజ్ అనంతపురం, ప్రసన్నాయిపల్లి, ఆర్డీటీ ధర్మవరం, కర్నూల్, కెఎస్ఆర్ కాలేజ్ అనంతపురం, ప్రసన్నాయిపల్లి, తాడిపత్రి శ్రీవివేకానంద కాలేజ్ జట్లు పాల్గొన్నాయి. ఇందులో మొదటి బహుమతి ఆర్డీటీ ధర్మవరం జట్టుకు రూ.25వేలు, రెండవ బహుమతి కర్నూల్ జట్టుకు రూ.15వేలు మంత్రి అందజేశారు. అనంతరం మంత్రి సత్యకుమార్యాదవ్ మాట్లాడుతూ...మన సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించడమే ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ధర్మవరంలోని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేసినందుకు అలాగే మన సమాజంలో సంస్కృతిక సంప్రదాయాల పునరుద్దరణకు మీ అందరి సహకారం అవసరం ఎల్లప్పుడు ఉండాలన్నారు. క్రీడలు వినోదం

మిగతా 4లో






## మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**ఇంటిల్లిపాది సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్ష - కూడేరు సీఐ రాజు**



**కూడేరు, మేజర్ న్యూస్ :** భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు పురస్కరించుకుని కూడేరు మండల ప్రజలకు కూడేరు సీఐ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటిల్లిపాది సంతోషంగా సంక్రాంతి పండుగను నిర్వహించు కోవాలని ఆకాంక్షించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళ్లకుండా భోగి, మకర సంక్రాంతి, కనుమలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలి

**భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దహనం చేసిన సిపిఎం నాయకులు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీల ను



తక్షణమే తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్. మధు సూదన్, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి డిమాండ్ చేశారు. పెరిగిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయం పుచ్చలపల్లి సుందరయ్య భవన్ వద్ద విద్యుత్ బిల్లులను భోగిమంటల్లో దహనం చేసి నాయకులు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీల భారాన్ని సామాన్య ప్రజలు భరించలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇప్పటికే నిత్యవసరాల ధరలు అమాంతం పెరిగిపోవడంతో సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు కనీస జీవనం గడపలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలు భరించలేక అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తు చేశారు. తక్షణమే విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, లేదంటే అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకొని సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మురళి, వీరాంజనేయులు, రవికుమార్, కుమ్మర వెంకటేశులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజీలో పడి కార్మికురాలికి అస్వస్థత

**- కార్మికురాలని పరామర్శించిన సీఐటీయూ నాయకులు**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పట్టణంలో అండర్ డ్రైనేజీ ఎస్టీపి -2 వద్ద మున్సిపల్ కార్మికురాలు ప్రమీల పనిచేస్తూ ప్రమాదవశాత్తు సోమవారం అండర్ డ్రైనేజీలో పడి అస్వస్థత గురైంది. గమనించిన తోటి కార్మికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ నాయకులు జగన్మోహన్ రెడ్డి, ఉమా గౌడ్, హనుమంత్ రెడ్డి ఆసుపత్రి వద్దకు చేరుకుని పరామర్శించారు. జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మికురాలు ఆరోగ్య పరిస్థితి ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

## తిరువూరు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న అహుడ చైర్మన్ టీసీ వరుణ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన తిరువూరులో జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్ మామ వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీసీ వరుణ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఎంతో చక్కటి పండుగ వాతావరణం లో కుటుంబ సభ్యులందరూ ఒకే చోటకు చేరి సంబరంగా సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. అనంతపురం నుండి జనసేన పార్టీ నగర అధ్యక్షులు పొదిలి బాబురావు తోపాటు జనసేన నాయకులు సంజీవ రాయుడు, లాల్ స్వామి రాయల్, వల్లంశెట్టి రమణ రాయల్, జక్కిరెడ్డి ఆదినారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆకుల కుటుంబ సభ్యులు

**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో మండల టిడిపి పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు మండల ప్రజలకు, రైతులకు భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.ఆర్డీటీ తరపున క్రికెట్ టీం కి సెలెక్ట్ అయిన ప్రతి క్రీడాకారునికి స్పోర్ట్స్ డ్రెస్ కోసం ఆకుల బాబు 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.మండలంలోని కురగానిపల్లి గ్రామంలో ఉన్న చెన్నకేశవ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు ఆకుల విజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు వృద్ధులందరికీ చలినుండి కాపాడటానికి స్వెటర్లను వితరణగా అందించారు. వృద్ధులు, వృద్ధాశ్రమ ప్రొప్రైటర్ ఆకుల బాబు, ఆకుల కిషోర్, ఆకుల కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఆకుల బాబు మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం చేపట్టిన విధి విధానాలన్నీ భోగి మంటలలో కాలిపోయాయని, కూటమి ప్రభుత్వంతో రాష్ట్రంలోని ప్రజలందరికీ వెలుగులతో పాటు సంక్షేమం, అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలియజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్



కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మన రాష్ట్రాన్ని ప్రగతిపథం వైపు నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.శింగనమల నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకించి కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలలోనే నార్పల మండల అభివృద్ధికి దాదాపు నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల కుటుంబ సభ్యులు, ఆకుల కిషోర్, ఇస్మాయిల్, ప్రదీప్ ఆచారి, సాలేహా, కుల్లాయప్ప,టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రైతు సంఘం సిపిఎం ఆధ్వర్యంలో విద్యార్థులకు సంక్రాంతి ఆటల పోటీలు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలో ఏపీ రైతు సంఘం సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం కడదర కుంటలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. తాడు లాగుట చెంచాలాట, కుర్చీలాట, డాన్స్ ప్రోగ్రాంలు నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు పెన్నులు, కంపాక్స్‌లు, బుక్కులు తదితర వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి, వీరప్ప, వెంకటేష్, రాధాకృష్ణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో విద్యుత్ బిల్లులను తగలబెట్టిన కెవిపిఎస్ నాయకులు



**హిందూపురం మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలోని చౌడేశ్వర్ కాలనీలో భోగిమంటల్లో విద్యుత్ బిల్లులను తగలబెడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ సరస్వతమ్మ, గంగమ్మ, లక్ష్మీదేవమ్మ ,అలివేలమ్మ, శోభ రామలక్ష్మమ్మ గులాబ్ జాన్ నారాయణప్ప కదిరప్ప తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ ట్రూ ఆఫ్ కరెంటు చార్జీలు వందలాది రూపాయలు కట్టలేక పేదలు ఇబ్బంది పడుతున్నారని, చార్జీలు తగ్గించాలని, ఆదానీ, అంబానీ లకు దోచి పెట్టే దానికోసం స్మార్ట్ మీటర్లు బిగించి చిన్న, సన్నకారు రైతులకు అధిక బిల్లులు వస్తున్నాయి. కాబట్టి స్మార్ట్ మీటర్లు తొలగించాలని దళితులు ఎక్కడున్నా ఉచిత కరెంటు ఇవ్వాలని, ఈరోజు భోగిమంటల్లో విద్యుత్ బిల్లులను, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో తగలబెట్టడం జరిగింది. అదేవిధంగా మేలాపురంలో కామ్రేడ్ గంగమ్మ ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లులు తగలబెట్టడం జరిగింది. ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యుత్ బిల్లులు తగ్గించి స్మార్ట్ మీటర్ లను తొలగించాలని కెవిపిఎస్ డిమాండ్ చేశారు.

## వెంకటస్వామి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్



**హిందూపురం మేజర్ న్యూస్:** నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్, జేవీఎస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ జె ఈ వెంకటస్వామి స్వర్గస్తులయ్యారని విషయం తెలుసుకుని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహం వద్ద నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు సన్మానం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో 22-01-2025 తేదీ నుండి జరిగే జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు బిఆర్‌కె సంస్థ కార్యాలయం నందు సన్మానం చేయడం జరిగింది. విజయవాడలో జరిగిన 68వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో కొనకొండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎం నందిని అండర్ 19బాలికల క్యాటగిరీలో బంగారు పథకము సాధించి నేషనల్ సైక్లింగ్ పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది. అలాగే గడేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన లవన్ కుమార్ అండర్ 19 బాలురు కేటగిరీలో ద్వితీయ స్థానం సాధించి నేషనల్ సైక్లింగ్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది, వీరికి ఈరోజు అనంతపురం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సోమశేఖర్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి పాండురంగ, సైక్లింగ్ అసోసియేషన్ ఫౌండర్ మల్లికార్జున, ఎంఇఓ, ప్రధానోపాధ్యాయులు తిమ్మారెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీనివాసులు, పుండరీకాక్ష, ఫిజికల్ డైరెక్టర్స్ అయూబ్ ఖాన్, సత్యనారాయణ, ఉపాధ్యాయులు మల్లికార్జున, శంకర్ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## దోనిముక్కల రోడ్డులో పేద ప్రజలకు ఇచ్చిన స్థలాలపై సమగ్ర విచారణ చేయాలి

**ముఖ్యమంత్రి చెప్పిన విధంగా రెండు సెంట్ల స్థలం, రూ.4లక్షలు నిర్మాణానికి పేదలకు ఎప్పుడు ఇస్తారు?**



**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సోమవారం దోనిముక్కల రోడ్డులో పేదలకు ఇచ్చిన లేఅవుట్లను సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించినది. ఈ బృందంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, కార్యదర్శి గౌస్, మండల కార్యదర్శి రాము రాయల్, ఏఐటియుసి మండల అధ్యక్షులు తలారి సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, పుల్లయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో గతంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లు పేరుతో వేల పట్టాలు ఇచ్చారు 2014-2019 మధ్యలో తెలుగుదేశం ప్రభుత్వంలో రైల్వే లైను కు ఇరువైపులా ఉన్న పేదలకు, మరియు మున్సిపల్ స్థలాల్లో ఉన్న పేదలను ఖాళీ చేయించాలని పట్టాలు వేల లోనే ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో నే 3464 మందికి పట్టాలిస్తే, కేవలం 1.196 మంది మాత్రమే పూర్తిగా ఇల్లు నిర్మించుకున్నారని, మిగిలిన వారు ఇల్లు నిర్మిచూపుకోలేదని హౌసింగ్ అధికారులు చెబుతున్నారు. కానీ ఇంటి నిర్మాణాలకు మాత్రం 39కోట్ల 90లక్షల 40 వేల 906 రూపాయలు పేదలకు ఇచ్చినట్లు హౌసింగ్ రికార్డులో తేలుతున్నాయి. మరి ఇదే నిజమైతే 3464 మంది ఇల్లు ఎందుకు నిర్మించుకోలేదు. తక్షణమే రెవెన్యూ మున్సిపల్ అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలిన చేసి ప్రభుత్వ రికార్డులలో ఉన్న పేదల చేతిలో ఇళ్ల స్థలాలు ఉన్నాయా, లేక గతంలో అధికారంలో ఉన్న వారి అనుచరుల చేతిలో ఉన్నాయా, విచారణ చేపట్టాలని జగదీష్ డిమాండ్ చేయడం జరిగింది.

# ఆసుపత్రిలో మరోసారి చెలరేగిన సైబర్ నేరగాళ్లు

▸▸ మొదటి పేజీ తరువాయి

నేటి దినపత్రిక సూర్య గత 15 రోజుల క్రితం వరుస కథనాలతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారులకు హెచ్చరించింది. వారి నిర్లక్ష్యం కారణంగా ఆదివారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రధాన విభాగంలో 6 మందితో 15 వేల రూపాయలను 7799 220080 నంబర్తో భారీ ఎత్తున డబ్బులను వసూలు చేశాడు. ఆరోగ్యశ్రీ ద్వారా మీ ఖాతాలకు 11000 జమ అవుతాయని, మరొకరికి 24,000 జమ అవుతాయని, మరొకరికి 34 వేల రూపాయలు జమ అవుతాయని నమ్మబలికాడు. ఒక్కొక్కరు 1300 అందించాలని మరొకరు 3300, తాను అందించిన డబ్బులు 300 అందలేదని మరోసారి పంపించాలని హెచ్చరించి ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన హరి అనే వ్యక్తితో వేయించుకున్నాడు. ఇలా మొత్తం 6 మందితో 15 వేల రూపాయలను యదేచ్చగా వేయించుకున్నాడు.

ఇది మరీ వెరైటీగా ఉంది. ఏకంగా ఆసుపత్రిలోని ఓ విభాగంలో ఆదివారం రాత్రి ఏకంగా రోగులతో మాట మంతి కలిపి మీకు ఆరోగ్యశ్రీ డబ్బులు పడతాయని మీరు ఎలాంటి భయం పడాల్సిన పనిలేదని వారికి ఎంతో చక్కగా గోడ కట్టినట్లుగా అబద్ధాన్ని ఎంతో నిజం చేసి వివరాలను పూస గుచ్చినట్లు చెప్పాడు. అంతటితో ఆగకుండా ఉరవకొండ మండలంలోని నింబగల్లు పంచాయతీకి చెందిన రోగికి ఆరోగ్యశ్రీ కార్డులో పేరు నమోదు కాలేదు. ఏం భయపడాల్సిన పనిలేదు 1500 రూపాయలు చెల్లిస్తే గంటల వ్యవధిలోనే ఆరోగ్యశ్రీ కార్డును అందిస్తానని నమ్మబలికాడు.

నా పేరు హరి. మాది కూడేరు మండలంలోని రామచంద్రాపురం. మా నాన్నకు ఆపరేషన్ అయితే ఆసుపత్రికి వచ్చాను. ఆరోగ్యశ్రీ కి సంబంధించి డబ్బులు పడతాయంటే తొలుత 3300, ఆ డబ్బులు పడలేదని మరోసారి 3300 వేసాను. నా దగ్గర ఫోన్ పే డబ్బులు లేకపోయినా వేరే వారికి నగదును అందించి ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించాను. తనను ఆదుకోవాలి.



## ముందే హెచ్చరించినా అధికారుల నిర్లక్ష్యం

ఈ అంశానికి సంబంధించి గత 15 రోజుల క్రితమే నేటి దినపత్రిక సూర్య ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సైబర్ నేరగాళ్ల వల అంటూ వరుస కథనాలను ప్రచురించింది. కానీ అధికారులలో మాత్రం ఎలాంటి స్పందన లేకపో వడంతో ఆసుపత్రిలో తిష్ట వేసిన దుండగులు ఏకంగా వేలకు వేలు డబ్బులను కాజేస్తున్నారు. అధికారులలో స్పందన లేకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని భ్రష్టు పట్టించ డంలో కీలక పాత్ర పోషిస్తున్న వారి వ్యవహారంతోనే ఇలాంటి దరిద్రమైన పరిస్థితి నెలకొందని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిర్లక్ష్యపు రోగం పట్టుకుందని తెలిపిన అధికారులలో మాత్రం ఏ మాత్రం స్పందన లేక దరిద్రమైన దౌర్భాగ్యమైన ఆసుపత్రిగా తయారైంది.

రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి దరిద్రమైన పరిస్థితి ఉంటే రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితి ఉందో ఇలాగే అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఉండగా ఇలా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని విభాగాలలో వరుస సైబర్ నేరాలు చోటుచేసుకుంటున్న అధికారులు స్పందించకపోవడం పై తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.

## పేదల డబ్బులు పోతే మాకేంటి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే వారంతా పేదలు. వారి డబ్బు పోతే మాకేంటి అనే నీచమైన స్వభావంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారుల వ్యవహారం ఉండడంతోనే ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. కనీస స్పందన లేకపోవడంతో రోజురోజుకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీల వ్యవహారం ఇలా సైబర్ నేరగాళ్ల వ్యవహారం అత్యంత దారుణంగా తయారయింది. ఇప్పటికైనా అధికారులలో మార్పు రాకపోతే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం కరువై దొంగతనాలు అధికమై రోగులు తీవ్ర అవస్థలు పడే పరిస్థితి నెలకొంటుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవ చూపాలని కోరుతున్నారు.

నా పేరు ఓబన్న. మాది రామినేపల్లి. నాకు రోడ్డు ప్రమాదం జరగడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చాను. కానీ నాకు ఆరోగ్యశ్రీ కార్డులో నా పేరు నమోదు కాలేదు. దీంతో ఆసుపత్రికి వచ్చిన



ఒక వ్యక్తి ఆరోగ్యశ్రీ కార్డును గంటల వ్యవధిలో తయారుచేసి ఇస్తానని 1500 డబ్బులు అందించాలని కోరాడు. తన దగ్గర డబ్బులు లేవని అతనికి తెలియజేయడంతో ఫోన్ పే ద్వారా చెల్లించమని కోరాడు. తమ దగ్గర అదంతా డబ్బు లేదని చెప్పడంతో తమను గంట పాటు బతిమలాడాడు.

తమ దగ్గర అన్ని డబ్బులు లేవని చెప్పగా వారితో మాట మంతి కలిపి వారిని బాగా నూరి పోసాడు. కానీ వారి వద్ద డబ్బులు లేకపోవడంతో ఏమి చేయాలో తెలియక వెళ్ళిపోయాడు.

# సామాన్యులపై పోలీసుల జులుం

### బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోండి

### నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సామాన్యులపై పోలీసుల జులుం ప్రదర్శించి అకారణంగా దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని నగర డిఎస్పీ శ్రీనివాస్ కు నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం ఫిర్యాదు చేశారు. నగరంలోని ఆర్టిఓ కార్యాలయం సమీపంలో ఉండే సాఫ్ట్వేర్ ఉద్యోగి ఇంతియాజ్ అహ్మద్ టూ టౌన్ కానిస్టేబుల్ హోం గార్డ్ తో కలసి విచక్షణ రహితంగా దాడి చేయడమే కాకుండా భాదితునిపైనే కేసు నమోదు చేయడంతో సోమవారం నగర డిఎస్పీ శ్రీనివాస్ ను మేయర్ మహమ్మద్ వసీం మైనార్టీ నాయకులతో కలసి వెళ్లి ఘటనకు దారి తీసిన పరిస్థితులను వివరించడంతో పాటు దాడి ఘటన వీడియోలను అందించి బాధ్యులైన



సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ తన నివాసంలో జరిగిన చోరీ ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది అని అడిగిన సాఫ్ట్వేర్ ఉద్యోగి ఇంతియాజ్ అహ్మద్ ను విచక్షణ రహితంగా చావబాదడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇటీవల కాలంలో నగరంలో సామాన్యులపై పోలీసుల దాడులు అధికమయ్యాయని ఆరోపించారు. ఒక లాయర్ పోలీస్ స్టేషన్ లోనే అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం, టవర్ క్లాక్ వద్ద ట్రాఫిక్ పోలీసులు యువకుడిపై బూటు కాళ్లతో తన్నడం వంటి ఘటనలు మరవకనే సాఫ్ట్వేర్ ఉద్యోగిపై దాడి ఘటన జరిగిందని ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. మేయర్ వెంట వైసీపీ మైనార్టీ జిల్లా అధ్యకులు సైపుల్లా బేగ్,మాజీ వక్స్ బోర్డ్ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్,కార్పొరేటర్లు రహంతుల్లా,కమల్ భూషణ్,జిల్లా సెక్రటరీ ఆర్గనైజషల్ ఖాజా,నాయకులు దాదు,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## నక్కలపల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో పోతన సప్తాహ కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ పోతన భాగవత సప్తాహ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీ పోతన భాగవత సప్తాహ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 13వ తేదీ ఐదవ రోజు శ్రీకృష్ణ లీలలు, చల్దులారగించుట నక్కలపల్లి విద్యార్థులకు కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఖాళీయ మర్దనం సన్రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులచే ఆలపించడం జరిగింది. శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ పవిత్ర కార్యక్రమాన్ని భక్తి, శ్రద్ధతో మన సాంస్కృతిక ఆధ్యాత్మిక వారసత్వాన్ని సంరక్షించుకునే ఈ పవిత్ర కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించి మెమోటోలు ఇచ్చి భాగవత పుస్తకాలను నారాయణరెడ్డి అందించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో సన్రైజర్స్ కరస్పాండెంట్ మారెన్న నారాయణరెడ్డి కి శాలువాతో సన్మానించి స్కూల్ తరపున మెమెంటో అందించడం జరిగింది. అలాగే భాగవతమును ఆలపించిన విద్యార్థులకు మెమొంట్ లు, పుస్తకాలను అందించడం జరిగింది. పోతన సప్తాహ కార్యక్రమం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా నాగేశ్వర్ రెడ్డి, నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, తిరుమలరెడ్డి సన్రైజర్స్ కరస్పాండెంట్ మారెన్న, సిరపురం నాగరాజు, నక్కలపల్లి భక్తులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలు..

### వేధింపులు తాళలేక వరలక్ష్మి ఆత్మహత్యాయత్నం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం భైరవ్ నగర్ కాలనీకి చెందిన జయమ్మ కుమార్తె వరలక్ష్మి ఇంటి అవసరాల నిమిత్తం రాజు నందిని కొంతమంది వ్యక్తుల వద్ద రూ. రెండు రూపాయల వడ్డీకి అప్పు చేసింది. అయితే ఇచ్చే అప్పుడు రూ. 2 వడ్డీకి ఇచ్చి ఆ తర్వాత వారం వడ్డీ, ముఖం వడ్డీ పేరిట రూ 10 రూపాయలు వడ్డీ వసూలు చేస్తున్నారని బాధితురాలు వరలక్ష్మి వాపోయింది. తాను ఇంత వడ్డీ కట్టలేనని వాపోవడంతో ఆమెను ఇంటి దగ్గర నుంచి ఈడ్చుకుంటూ రోడ్డులో కొట్టేసరికి మనస్థాపానికి గురై వరలక్ష్మి ఆత్మహత్యయత్నానికి పాల్పడడంతో ఆమెను చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. తాను రాజు, నందిని, గంగయ్య బుల్లెట్ నారాయణ పార్వతి నాగేంద్ర కుమార్ రమణమ్మ వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వాపోయింది. ఈ వడ్డీ వ్యాపారస్తుల నుంచి పోలీసులు తనకు రక్షణ కల్పించాలని ఆమె వేడుకునింది.

# భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా యువమోర్చా పట్టణ శాఖ అధ్యక్షుడు కరాటే రవి తేజ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గుంతకల్లులో ఉన్నటువంటి విశ్వహిందూ పరిషత్ బాలల అనాధ ఆశ్రమం మరియు వృద్ధాశ్రమంలో మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బండారు కృష్ణమూర్తి మాట్లాడుతూ కేవలం కుటుంబంతోనే కాకుండా ఇటువంటి అనాధాశ్రమాల్లో వృద్ధాశ్రమాల్లో వారితో కలిసి పండుగ చేసుకోవడం వారికి కూడా మానసికంగా బలాన్ని ఇస్తుందని కావున భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని బిజేవైఎం నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నమామి గంగే రాష్ట్ర కోకన్వీనర్ కొలిమి శేకన్న, సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు బిజెపి రంగన్న, మాజీ పట్టణ అధ్యక్షులు పట్నం రామాంజనేయులు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మొండ్ల కేశవ, ఉపాధ్యక్షులు రవీంద్ర, లింగేశ్వర్, చక్రపాణి, వంశీ, భాగ్యరాజ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందించాలి

### ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి, జిల్లా కలెక్టర్

### -బుక్కరాయసముద్రం - 4 గ్రామ సచివాలయాన్ని, మండల పోలీస్ స్టేషన్ తనిఖీ



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి ఆదేశించారు. సోమవారం సాయంత్రం బుక్కరాయ సముద్రం - 4 గ్రామ సచివాలయాన్ని, మండల పోలీస్ స్టేషన్ని ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తదితరులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బుక్కరాయసముద్రం మండల పోలీస్ స్టేషన్లో వర్షం నీటిని ఒడిసి పట్టేందుకు ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతను వారు పరిశీలించారు. అనంతరం బుక్కరాయసముద్రం-4 గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చూసుకోవాలన్నారు. సచివాలయంలో ఎంత మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు, రిజిస్టర్ ల మెయింటెనెన్స్, తదితర వివరాలు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తహసీల్దార్ పుణ్యవతి, సిఐ కరుణాకర్, ఎంపిడిఓ సాల్మన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఆరుద్రోత్సవం



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శైవాలయాల్లో సోమవారం ఆరుద్రోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని కోటలో వెలసిన శ్రీ నగరేశ్వర స్వామి , జంబుకేశ్వర స్వామి , బళ్లారి రోడ్డు లో ఉన్న నీలకంఠేశ్వర స్వామి, వినాయక సర్కిల్ లోని బసవేశ్వర దేవాలయాల్లో ఆరుద్రోత్సవం సందర్భంగా ఉదయం గణపతి పూజ, పంచామృతాభిషేకము, రుద్రాభిషేకము, అన్నాభిషేకము, విశేష పుష్పార్చన, ధూపదీప నైవేద్యాలు, మహా మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు.

## ధర్మవరంలో మిన్నంటిన సంక్రాంతి శోభ

మొదటి పేజీ తరువాయి



కోసం కాదని ఈ క్రీడల వల్ల మానసిక, శారీరక దృఢత్వానికి దోహదపడ తాయన్నారు. సంబరాల్లో ఎలాంటి అవాంచనీ య సంఘటనలు జరగకుండాడీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీఐలు నాగేంద్ర ప్రసాద్, రెడ్డప్పలు పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి, ఆర్డీఓ మహేశ్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్. బీజేపీ కార్యాలయ ఇన్చార్జ్ హరీశ్ బాబు, నాయకులు చంద్ర,సాకే ఓబుళేశు ,శ్యామరావు, జనసేన నాయకులు అడ్డగిరిశ్యాంకుమార్ లు పాల్గొన్నారు.

## యావన్మందికి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు

### - ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ప్రజలలు, ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గంలోని యావన్మంది ప్రజానీకానికి శాసనమండలి ఫ్రీ విలేజ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి మాట్లాడుతూ తెలుగుజాతి స గర్వంగా జరుపుకునే అచ్చమైన తెలుగు పండుగ సంక్రాంతి అని గుర్తు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు లోగిళ్ళన్నీ పండుగ శోభాయమానంతో కలలాడుతూ అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడేలా ఈ పండుగ అందరికీ శుభాలను చేకూర్చాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బంధువులు, మిత్రులు, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని, వారికి ఆర్థికంగా కలసి రావాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా సంక్షేమ ఫలాలు అందరికీ చేరి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ అభివృద్ధిలోకి రావాలని ఆయన కోరుతూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

## తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు...

### జనసేన జిల్లా నాయకులు బళ్లారి అనిల్ కుమార్..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** తెలుగు ప్రజల జీవితాల్లో సంక్రాంతి పండుగ భోగభాగ్యాలు సుఖసంతోషాలు నింపాలని జనసేన జిల్లా నాయకులు బళ్లారి అనిల్ కుమార్ అభిలాషించారు. జనసేన పార్టీ తరపున ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో సంతోషాలు విరాజిల్లుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో పల్లె సీమల్లో నూతన శోభ సంతరించుకొనిందని, బళ్లారి అనిల్ కుమార్ పేర్కొన్నారు.

# ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తాడిపత్రి పరిధిలోవిస్తృత పర్యటన

మొదటి పేజీ తరువాయి





పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికగా, అనంతరం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారికి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాడిపత్రి పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయంలో స్వామి వారిని ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, చరిత్ర గురించి వారికి ఆలయ అర్చకులు తెలియజేసి, తీర్థప్రసాదాలు అందించారు. ఆ తరువాత తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని వారు తనిఖీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, తదితరులతో పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం తాడిపత్రి మండలంలోని చుక్కలూరు గ్రామం వద్దనున్న సిద్ధార్థ కోల్డ్ స్టోరేజ్ ని వారు పరిశీలించారు. కోల్డ్ స్టోరేజ్ లో ఫ్రూట్ కేర్ యాక్టివిటీ జరుగుతుండడంతో రైతులకు కంపెనీ ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తోంది, బనానా హార్వెస్టింగ్, ప్రీ కూలింగ్ యూనిట్ లో స్టోరేజ్, ఎగుమతికి సంబంధించి, లాజిస్టిక్స్, తదితర వివరాలు వారు అడిగి తెలుసుకున్నారు. అటు తరువాత పుట్లూరు మండలం ఏ.కొండాపురం గ్రామం వద్ద దానిమ్మ తోటలను ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా దానిమ్మ పంట సాగు, డ్రిప్ సౌకర్యం, ఎంత ఖర్చయింది, ఎంత ఖాళీతో చెట్లను నాటుకున్నారు, ఖర్చు, ఆదాయం, తదితర వివరాలను రైతులతో ఆరా తీశారు. రైతు పద్మావతికి చెందిన దానిమ్మ తోటలో కుమారుడు మోహన్ దానిమ్మ పంట సాగు, ఇతర వివరాలను వారికి తెలియజేశారు. అనంతరం ఏ.కొండాపురం వద్ద చామంతి తోటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ పంట సాగు, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ముచ్చుకోట గ్రామం వద్ద బనానా ప్యాకింగ్, ఎగుమతి, గ్రేడింగ్, వాషింగ్ చేసే యూనిట్ ని తనిఖీ చేసి పలు వివరాలు రైతులతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీడీ రఘునాథరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి పల్లవి, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## తాడిపత్రి మున్సిపాలిటీ నిర్వహణ అద్భుతం

మొదటి పేజీ తరువాయి

భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని వారు నిర్వహిస్తున్న అనేక విధానాలు దేశానికే ఆదర్శమని కొనియాడారు. కార్యాలయా నిర్వహణకు సంబంధించి తీసుకున్న ప్రతి చిన్న అంశాన్ని వారు పరిశీలించారు. వారితో పాటుగా వచ్చిన ట్రైనీ కలెక్టర్లకు వాటి గురించి నిశితంగా వివరించారు. తాడిపత్రి ఇలాంటి పట్టణంలో మున్సిపాలిటీ నిర్వహణ అత్యంత పకడ్బందీగా నిర్వహించడం పై వారు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలకు అవగాహన కల్పించడం చెత్త నుంచి దూరంగా ఉంచేటట్లు చేసే విధంగా వారిని ప్రోత్సహించడం విద్యుత్ ఆదా నీటి సరఫరా వంటి అనేక అంశాలను వారు పరిశీలించారు. ప్రధానంగా ప్లాస్టిక్ ను రూపుమాపేందుకు తీసుకున్న చర్యల గురించి వారినే అడిగి తెలుసుకున్నారు. వీటి విధానం పై దేశ వ్యాప్తంగా చేపట్టాల్సిన చర్యల గురించి వారు చర్చించారు. భవిష్యత్తులో కూడా తాడిపత్రి మున్సిపాలిటీ వ్యర్థాలను మరుగునీరు నిర్వహణ ఇదే విధంగా కొనసాగించాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ విజిటర్స్ నోట్ లో తాడిపత్రి మున్సిపాలిటీ సందర్శనపై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేస్తూ కితాబునందించారు.

## అంగరంగ వైభవంగా మోహిని ఉత్సవ వేడుకలు

### ఆలయ ఈవో వెంకటేశులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం మోహిని ఉత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా, అర్చకులు, భక్తాదులు, దాతలు, ఆలయ సిబ్బంది నడుమ మోహిని ఉత్సవ వేడుకలను నిర్వహించారు. తొలుత అర్చకులు మకరంద బాబు, భాను ప్రకాష్, కోనేరా చార్యులు, మూలవిరాట్ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వైనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకిలో మోహిని ఉత్సవ ఉత్సవాలను ఆశీర్వలు చేసి పట్టణ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. తొలుత దాతలైన గంజికుంట శ్రీధర్ బాబు, గంజికుంట కిషోర్ బాబు పేరిటన అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి ఘనంగా సన్మానించి, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పోరాల్ల పుల్లయ్య, వారి శిష్య బృందం ఆలపించిన సంకీర్తనలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్ చైర్మన్ చెన్నంశెట్టి జగదీష్, ప్రసాద్ దంపతులు, భక్తాదులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ఆదరణ సేవ సమాజ్




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అభాగ్యులకు అనాథలకు మేము అండగా ఉంటాం అంటూ నిన్ను సేవా కార్యక్రమాలు చేస్తు న్న ఆదరణ సేవా సమాజ ట్రస్ట్ మరొకసారి సంస్థ ఔదార్యాన్ని చాటుకుంది. నగరంలో ఆర్కే నగర్ లో నివాసం ఉంటున్న బిలాల్ వృత్తిరీత్యా డ్రైవర్ అతని కుమారుడు అలీ అబ్బాస్ 18 నెలలు అనుకోని ప్రమాదం లో వేడి నీరు అతని శరీరం కింది భాగంలో పడడం వల్ల శరీరం కింది భాగం ఎక్కువ శాతం కాలిపోవడం జరిగినది. మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తూ ఉన్నారు. వైద్య సహాయం కోసం మన ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ వారిని సంప్రదించగా సంస్థ కూడా దాతలను అభ్యర్థించడం జరిగినది. ఈ నేపథ్యంలో దాతలు మనస్ఫూర్తిగా తమ మానవత్వాన్ని చాటుతూ స్పందించి సహాయం అందిం చిన రూ.15,000 రూపాయల మొత్తం ధనాన్ని వారి కుటుంబ సభ్యులకు ఆదరణ సేవా హోమ్ నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా, ముంతాజ్ అందించారు. ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించి మమ్మల్ని ప్రోత్సహిస్తున్న గౌరవ సభ్యులకు, దాతలకు, మిత్రులకు, విద్యార్థులకు, శ్రేయో భిలాషులకు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు.

## కాలువ పనులకు భూములు కోల్పోయిన రైతులకు రూ.99లక్షల54వేలు మంజూరు

### రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** 2019 ఎన్నికల లోపల చేసినకాలువ పనుల వల్ల భూములు నష్టపోయిన రైతులకు గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు గాను ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదనీ. గతప్రభుత్వాన్ని ఎన్నిసార్లు వేడుకున్నా నిధులు మంజూరు కాలేదు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరు నెలల లోపల హంద్రీనీవా 36 ప్యాకేజీ కింద కాలువ పనులకు భూములు కోల్పోయిన రైతులకు 99 లక్షల 54 వేల రూపాయలు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నిధులు మంజూరు చేయించడం జరిగింది. ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా కాలువపనులకు భూములు నష్టపోయిన రైతులందరికీ 16 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఐదు సంవత్సరాలుగా ఎదురు చూసి నష్టపోయిన రైతులందరూ ఈరోజు నిధులు మంజూరు చేయించిన పయ్యావుల కేశవ్ కు కృతజ్ఞతా భావంతో హర్షం వ్యక్తం చేశారు.

## సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం ముందు ముగ్గులతో అలంకరణ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో స్థానిక మున్సిపాలి టీ కార్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ ఆధ్వర్యంలో ముగ్గులు వేసే కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గులకు హరివిల్లు అని, పట్టణ ప్రజలం దరికీ అధికారులకు మున్సిపల్ సిబ్బందికి ముందుగా భోగి శుభాకాంక్షలు తెలుపుతూ అదేవిధంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలు మీ జీవితంలో అశాంతిని, దారిద్రాన్ని దగ్ధం చేసి భోగభావాలతో నింపి ఈ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, కనుమ కమనీయమైన ఆనందాలను కలుగజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు శానిటేషన్ సిబ్బంది మహిళలు ముగ్గులు వేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## సుగురు అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



హిందూపురం మేజర్ న్యూస్ : సూగూరు అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన పనులను సోమవారం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఈనెల 26వ తేదీ ప్రధాని నరేంద్ర మోడీ చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న విగ్రహ శిల్పి అశోక్ గుడియార్ ని సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. సుగురు అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు దృఢ సంకల్పంతో పనిచేస్తున్న ట్రస్ట్ బోర్డు చైర్మన్ వై.సి.చంద్రశేఖర్ కి శాలువతో సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలిపిన. ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అభయ్ ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటు శుభ పరిణామం ఈ కార్యక్రమానికి మా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ వైస్ చైర్మన్ రాయల్ గోపాల్, కమిటీ సభ్యులు గాన కిషోర్ ,భక్తాదులు శివ,హనుమంతు ఇతరులు సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్వీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని జీసస్ నగర్ లో ఉన్న ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో సంక్రాంతి సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు వేసిన ముగ్గులు తెలుగు సంప్రదాయాన్ని ప్రతిబింబి చేలా ఆకట్టుకున్నాయి. కళాశాల వైస్ చైర్మన్ సి .చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ,సాంస్కృతి సంప్రదాయాలు, పండుగలు ఎంతో గొప్పవని, విద్యార్థులు ప్రతి ఒక్కరు వాటి గురించి తెలుసుకుని ఆచరించాలని సూచించారు.సంక్రాంతి పండుగ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పండించిన ధాన్యం ఇంటికి చేరుకున్న తర్వాత ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్ వి ప్రసాద్, ఏవో శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపల్ డా. శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో పెద్దమ్మ జాతర

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పొదరాళ్ల పల్లి లో సోమవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో గ్రామదేవత పెద్దమ్మ తల్లి జాతరను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి యేటా సంక్రాంతి పర్వదిన అన్న గ్రామ దేవత పెద్దమ్మతల్లికి పెద్ద ఎత్తున జాతర నిర్వహించడం రివాజు. జాతర సందర్భంగా స్థానికు లు చుట్టు పక్క ప్రాంతాల వారు పెద్ద ఎత్తున గ్రామానికి తరలివచ్చి అమ్మవారి దేవాలయం ఎదుట బారులు తీరి తమ మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో ఏర్పాటుచేసి గ్రామంలో ఊరేగిం చారు. ప్రతి ఇంటి ముంగిట అమ్మ వారికి గృహస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా దేవాలయం లో కొలువైన పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసినట్లు పూజారి రవి తెలిపారు.



## 23న మదనపల్లిలో కనకదాస జయంతి ఉత్సవంకు తరలిరండి

### - కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బర శ్రీనివాసులు పిలుపు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాస 537 వ జయంతి ఉత్సవం, రాష్ట్ర కురుబ సంఘం జనరల్ బాడీ సమావేశం ఈనెల 23న మదనపల్లిలోని రామ్ తులసి కళ్యాణమండపంలో నిర్వహిస్తున్నట్లు కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కనకదాస జయంతోత్సవ పోస్టర్లను జబ్బల శ్రీనివాసులు జిల్లా కురుబ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి లో జరిగే కనకదాస జయంతి ఉత్సవానికి ముఖ్య అతిథులుగా కర్ణాటక , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు, షెఫర్డిఇం డియా ఇంటర్నేషనల్ జాతీయ నాయకులు, రాష్ట్ర కుల పెద్దలు , నాయకులు హాజరవుతారని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కురుబలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి చిరుతల విఠల్ గౌడ్, కురుబ సంఘం రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి పశికేరి లింగమూర్తి , రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణారెడ్డి పల్లి కాటమయ్య, కార్యదర్శి పశికేరి శివ, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు పశికేరి రమేష్ , జిల్లా అధికార ప్రతినిధి డివిటి సోమశేఖర్, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు బండి కాశి విశ్వనాద్, రాగే గోపాల్, మదనపల్లి పట్టణ అధ్యక్షుడు గుడి రామాంజనేయులు , తంబాలపల్లి నియోజకవర్గం అధ్యక్షులు గుడే శ్రీనివాసులు, అనిల్ కుమార్, కురుబ గురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## క్రికెట్ పోటీల్లో విజేతగా విద్యుత్ శాఖ జట్టు..

### - బహుమతులను అందచేసిన తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల, పట్టణ సీఐ రాగి రామయ్య

మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గత మూడు రోజులుగా జరుగుతున్న క్రికెట్ సంక్రాంతి ప్రీమియర్ లీగ్ ప్రెస్ క్లబ్ టోర్నమెంట్ లో భాగంగా సోమవారం ఫైనల్ మ్యాచ్ లో పొలిటిషన్ జట్టు పై విద్యుత్ శాఖ జట్టు విజయం సాధించి విజేత గా నిలిచింది. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యుత్ శాఖ జట్టు మరియు రన్నర్ గా నిలిచిన పొలిటిషన్ జట్టులకు తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మరియు పట్టణ సీఐ రాగి రామయ్య కలిసి ఇరు జట్లకు బహుమతులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ ప్రెస్ క్లబ్ మెంబర్లు మరియు కెప్టెన్ లు భక్తార్ సాబ్, సాయి, డాక్టర్ రవి శంకర్, క్రీడాకారులు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## ఫాదర్ ఫెర్రర్ జిల్లాకు చేసిన సేవలు వెలకట్టలేనివి

- ఉద్యోగస్తుల ఐక్యతకు క్రికెట్ టోర్నీ
- ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తులు క్రికెట్ టోర్నీ ప్రారంభం
- మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటర్న్ క్రికెట్ అసోసియేషన్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంత పురం జిల్లాకు ఫాదర్ ఫెర్రర్ విద్య, వైద్య, క్రీడా రంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఆయన పేరు మీద ఉద్యోగస్తులందరినీ ఒక వేదిక మీదకు తెచ్చి ఉద్యోగుల ఐక్యత కోసం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని వెటర్న్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు. వెట్రన్స్ క్రికెటర్ అసోసియేషన్ ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ ఫెర్రర్ జిల్లా స్థాయి ఉద్యోగస్తుల క్రికెట్ ఆరో రౌండ్ పోటీలను సోమవారం ఆర్డిటి మైదానం లో మచ్చా రామలింగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సభకు విజయరాజు కార్యదర్శి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రఘు, శంకర్, నాయక్, లాయర్ జయరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు రాయదుర్గం ఆర్టీసీ జట్టు లాయర్స్ జట్ల మధ్య పోటీని ప్రారంభించారు.

## సీనియర్ సౌత్ జోన్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ప్రతిభ..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : 21వ సీనియర్స్ సౌత్ జోన్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలు పాండిచ్చేరి రాష్ట్రం పాండిచ్చేరి లో ఈ నెల 11 నుంచి 13 వరకు దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు పాండిచ్చేరి ఆరు రాష్ట్రాలు పాల్గొన్న ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టు కేరళపై 3-1తో విజయం సాధించి ప్రథమ స్థానం సాధించింది. ఆంధ్రప్రదేశ్ మహిళల జట్టు తృతీయ స్థానం సాధించింది. ఆంధ్రప్రదేశ్ పురుషుల, మహిళల జట్లు సౌత్ జోన్ పోటీలలో విజయం సాధించడం పట్ల సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు శ్రీ కూన రవికుమార్ గారు, సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగేంద్ర గారు, సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సీ.ఈ.ఓ వెంకటేశులు, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ బాల్ అసోసి యేషన్ ట్రెజరర్ మరియు కోచ్ నరసింహారెడ్డి ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రథమ, తృతీయ స్థానం సాధించడం పట్ల క్రీడాకారులను, మేనేజర్లను అభినందించారు. ఈ విజయం రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి సహాయ సహకారం తో సాధ్యమైందని రాష్ట్ర ప్రభుత్వానికి, స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు.






# ధర్మవరంలో మకర సంక్రాంతి వేడుకలు





**- ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** మకర సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ వేడుకలను ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. తొలుత సాంప్రదాయ పద్ధతిలో ఎద్దుల బండిలో సంక్రాంతి పండుగ వేషధారణలో పంచ కట్టి క్రీడా మైదానంలోకి ప్రవేశించారు. అనంతరం క్రీడా మైదానంలో ఉన్నటువంటి బిజెపి నాయకులను కార్యకర్తలను అధికారులను మాట్లాడి వారికి సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేశారు. తదుపరి భోగిమంటలను ప్రారంభించారు. భోగి మంటల నడుమ మహిళలు తమ పాటలతో అందరినీ డుడు బసవన్న ప్రదర్శన కూడా అందర్నీ ఆకర్షించే విధంగా జరిగింది. డిఎస్పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు పట్టణ సిఐలు నాగేంద్రప్రసాద్ రెడ్డప్ప, ఎస్సైలు సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక్కం మధుసూదన్ రెడ్డి, ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు, ఆడివో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, బిజెపి నాయకులు అంబటి సతీష్ కుమార్, శ్యాం కుమార్, సాకే ఓబులేష్, జింక చంద్రశేఖర్, జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# వైభవంగా భోగి, సంక్రాంతి వేడుకలు

**-సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి**





**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కూటమి నాయకులు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున కాలేజీ గ్రౌండ్ ఆవరణంలో ముగ్గుల పోటీ, కోడిపందాలు, పొట్టేళ్ల పోటీలు, కబడ్డీ తదితర సాంస్కృతి కార్యక్రమాలు రాష్ట్ర బీసీ సంక్షేమ జోలి శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడం జరిగింది. పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సాంప్రదాయ దుస్తులతో భోగి, సంక్రాంతి పండుగ సాంస్కృతిక సంబరాల్లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రి సవితమ్మ, ముగ్గుల పోటీల్లో కబ్బడి తదితర సాంస్కృతి కార్యక్రమాలు పాల్గొని అందరినీ ఉత్తేజపరిచారు గెలు పొందిన వారికి మొదటి,రెండవ ,మూడవ బహుమతులను మంత్రి చేతుల మీదుగా విజయతలకు అందజేశారు సంక్రాంతి పండుగను ఆకట్టు కునే విదంగా హరిదాసు, గంగిరెద్దులు, గాలిపటాలు ఎగరవేయడం తాడు లాగటం, ఎద్దుల పోటీలు, వంటి పోటీలు నిర్వహించడం ఈ కార్యక్రమాలు సంక్రాంతి పండుగలు మరిచిపోలేని విధంగా నిలుస్తాయని అన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని పెనుకొండ, రుద్దం, సోమందేపల్లి, పరిగి, గోరంట్ల, ఐదు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసే నాయకులు కార్యకర్తలు పురుషులు పంచెకట్టులో, మహిళలు చీరలు ధరించి హిందూ సాంప్రదాయ పద్ధతిలో రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి కోగిర జయచంద్ర ప్రత్యేక ఎద్దుల బండిని ఏర్పాటు చేసి మంత్రి సవారి చేయించడం ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సిద్దయ్య, టౌన్ కన్వీనర్ శ్రీరాములు, మాధవ నాయుడు, మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, మాజీ సింగల్ విండ్ ఛైర్మన్ ఆంజనేయులు, వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ డివి ఆంజనేయులు, రాష్ట్ర కురుబ డైరెక్టర్ శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి వెంకట రాముడు, కన్వీనర్ సిద్ధలింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, కన్వీనర్ సోమశేఖర్ యాదవ, రాష్ట్ర డైరెక్టర్ కేశవయ్య, మొన్నమడుగు చిన్న వెంకటరాముడు, శేఖర్లపల్లి శ్రీరాములు, త్రివేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, సూర్యనారాయణ, నరహరి, చంద్రమౌళి, క్రిష్టప్ప, రంగప్ప, మాజీ ఎంపిటిసి కిష్టప్ప, నారాయణ, కోతుల మూర్తి, ఉప్పర బాబయ్య, రామలింగ, అనసూయమ్మ, రమణమ్మ, గాయత్రి తదితర ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడికి సన్మానం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు ఎస్ రమాకాంత్ రెడ్డికి మండల వైసీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి కుమారుడు ఎస్ రమాకాంత్ రెడ్డికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడిగా నియమితులైనందుకు ఆయన స్వగృహం వద్ద సాదర, రెడ్డి కులస్థుల ఆధ్వర్యంల ఘన సన్మానం నిర్వహించారు. గజ మాలతో సత్కరించి, శాలువాతో సన్మానించారు. తన పై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత ఇచ్చినందుకు వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్, శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు,పెనుకోండ సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్ కు ధన్యవాదాలు తెలిపారు. రమాకాంత్ రెడ్డి అదే విధంగ తనను సన్మానించిన తన కుల బాంధవులైన సాదర, రెడ్డి కులస్థులకు, మైనారిటి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ టౌన్ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, కంబాలప్ప, జగదీష్, బిమ్మూర్తి, బాబావాలి, ఆదినారాయణ రెడ్డి, హిమావళి, వెంకట్ నారాయణ రెడ్డి, రఘునాథ్ రెడ్డి తదితర వైసిపి నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ఉన్నారు.

## బత్తలపల్లిలో ఘనంగా భోగి వేడుకలు





**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బత్తలపల్లిలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారు జాము వరకూ వాడ వాడలా, వీధివీధిలో, ప్రతి ఇంటి ముంగిట భోగి మంటలు వేశారు. వయోభేదం లేకుండా, చలిని లెక్కచేయకుండా భోగి మంటల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కాగా బత్తలపల్లి తెదేపా నాయకులు తాళ్లూరి సతీష్ , జొన్న గడ్డల రంగనాయుడు ఆధ్వర్యంలో ధర్మవరం రోడ్డు నందు గల కాళీ ప్రదేశంలో భోగి మంటలను వేసి భోగి శు భాకాంక్షలు తెలియజేశారు. భోగి పళ్లను చిన్నారులపై పోసి దిష్టితీశారు. ఈ కార్యక్రమంలో నరిశెట్టి లక్ష్మానాయుడు, జాంపుల భాస్కర్, గోనుగుంట్ల కిరణ్, టి 24 మధు, అఖిల్ గిరీష్, పెద్దిరాజు, చైతన్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## అలరించిన నాట్య ప్రదర్శన

**-పరవశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠ శాల క్రీడామై దానంలో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన సంక్రాంతిసంబరాల వేడుకల్లో నిర్వహించిన నాట్యంలో లలితా కళానికేతన్ కళాకారులు చేసిన నాట్యం అబ్బుర పరిచింది. ఈ సంద ర్భంగా నాట్య గురువులు బాబూ బాలాజీ, రామలాలిత్య శిష్యబృందం కూచిపూడినాట్యం, భరతనాట్యం,జానపద నాట్యంతోపాటు సంక్రాంతి ప్రత్యేక నాట్యం కూడా ప్రదర్శిం చారు. దీంతో మంత్రి సత్యకుమార్ నాట్యకళాకారులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు. అదేవిధంగా ఆర్డీఓమహేశ్ కూడా కళాకారులను అభినందించారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా మంజునాథ్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా బాలం పల్లి మంజునాథ్ ఎన్నిక చేయడం జరిగిందని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరు గు తున్న సంస్థాగత ఎన్నికల్లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలంలో నూతన మండల అధ్యక్షుడు ఎన్నిక మండల ఇన్చార్జి ఆర్ఓ ఎనుముల రామకృష్ణ, ఎఆర్ఓ బాలగోపాల్, నాగప్ప ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. నూతన మండల అధ్యక్షునిగా బాలంపల్లి మంజునాథ్ ను పార్టీ సీనియర్ నాయకుడు నిమ్మకాయల ప్రసాద్ ప్రతిపాదించి బలపరిచి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు కలిగేరి సోమశేఖర్, అంజనప్ప, నర్సిరెడ్డి, బాలాజీ, గిరీష్, అంజి, లక్ష్మీనారాయణ, లక్ష్మీపతి, విశ్వాహిందు పరిషత్ నాయకులు వెదవ్యాస్, పల్లి భాస్కర్, గోపినాథ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్ముందు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం



**- జిల్లా అధ్యక్షులు రోషన్ జమీర్**

**ధర్మవరం టౌన్, మేజర న్యూస్ :** పేద ప్రజలకు పలు సేవా కార్యక్రమాలను ఎంఎండిఏ ద్వారా మున్ముందు కూడా నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షులు రోషన్ జమీర్ తెలిపారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ డెవలప్మెంట్ అసోసియేషన్ ద్వారా ఆకర్షితులైన పట్టణంలోని పలువురు సభ్యత్వం తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారు మాట్లాడుతూ తాము కూడా సమాజానికి సేవ చేస్తామని తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు దాదా పీర్, సభ్యులు మహమ్మద్, నసురుద్దీన్, అల్లా ప్రకాష్, కాసిం, అనీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాపునాడు పట్టణ అధ్యక్షుడిగా శివశంకర్ నియామకం



కదిరి, మేజర్ న్యూస్: కదిరి పట్టణ కాపు నాడు నూతన అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన యం.శివ శంకర్ ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణ పరిధిలో కాపుల అభివృద్ధికి, వారి పిల్లల విద్యాభివృద్ధికి, కాపుల సమస్యల పరిష్కారం కోసం చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులతోపాటు జోన్ -5కాపునాడు వీరాంజనేయులు, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు సురేంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి



కదిరి, మేజర్ న్యూస్ : పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భోగి పండుగ శివాలయం వీధి, రాయల సీమ సర్కిల్లో విద్యుత్ బిల్లులు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై దాదాపు రూ.20వేల కోట్ల రూపాయలు విద్యుత్ ఛార్జీల భారం మోపిందన్నారు. అదాని కంపెనీ లాభం కోసం స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. ట్రూ అప్ చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయల భారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని లేని పక్షంలో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జి.ఎల్. నరసింహులు నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, బాబ్జాన్, ముస్తక్, రఫీ, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద అన్నదానం



పుట్లూరు,మేజర్ న్యూస్ :పుట్లూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 65 వ సోమవారం దాతల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.అన్నదాన కార్యక్రమంతో పాటు దాతల సహకారంతో పురాతన గుడి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాతలు ఓబులేసు,వెంకటసుబ్బయ్య,లింగారెడ్డిపల్లి రామంజనమ్మ,హరినాథ్ రెడ్డి,బిజెపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఫండ్‌కు లక్ష రూపాయల చెక్ అందజేత

### - పట్టణ జనసేన అధ్యక్షులు చక్రవర్తి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జనసేన పార్టీకి ఫండ్ లక్ష రూపాయల చెక్ ,ను అందజేసిన హిందూపురం టౌన్ జనసేన పార్టీ అధ్యక్షులు చక్రవర్తి (చక్రి) అలాగే భోగి, సంక్రాంతి, కనుమ పండుగ సందర్భంగా బుద్ధుడు జ్ఞాపకను అందజేసి ఉపముఖ్యమంత్రి కి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీకోసం తనవంతు లక్ష రూపాయలు చెక్ ను అందజేసిన చక్రవర్తి(చక్రి)ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు.

## టిడిపినేత పార్థివ దేహానికి నివాళులర్పించిన వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్, జెవిఎస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ జెఈ వెంకటస్వామి స్వర్గస్తులయ్యారన్న విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని తెలిపారు.



# భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దగ్ధం

### - ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలి, సీపీఎం ఆందోళన



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ట్రూ ఆఫ్ చార్జీలు ,ఎలక్ట్రిక్ డ్యూటీ పేరుతో ప్రజలపై భారాలను వెంటనే రద్దు చేయాలని కొత్తచెరువు పుట్టపర్తి ప్రాంతాలలో భోగిమంటల్లో విద్యుత్ బిల్లులను దగ్ధం చేసి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఈ యస్ వెంకటేశ్ మాట్లాడుతూ విద్యుత్తు సర్దుబాటు చార్జీల పేరుతో ఆదాని విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై విద్యుత్ భారాలను తగ్గించాలని విద్యుత్తు ట్రూ ఆఫ్ చార్జీలు పెంపు తగ్గించేవరకు ఉద్యమిస్తామని తెలిపారు. ప్రజలు ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు పెంచినప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉంటూ బాదుడే బాదుడు అని రాష్ట్రంలో ప్రచారం చేసిన వారు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలపై అదనపు చార్జీల పేరుతో 17 వేల కోట్ల రూపాయలు భారం మోపడం దారుణమన్నారు. సిపిఎం జిల్లా నాయకులు సీనియర్ నాయకుల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాల వలన రైతులు పేదలపై భారీ స్థాయిలో విద్యుత్ భారం పడుతున్నదని స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారం మోపడం సరైనది కాదన్నారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, ఆదాని ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు కూడా సిపిఎం చేసే పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో పోరాటాన్ని తీసుకెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి కామ్రేడ్ బ్యాల్ల అంజి, ముత్యాలు, శంకర్ రెడ్డి, నాగమణి, శ్రావణి శాఖ కార్యదర్శి తిరుపాల్ చిన్నోడు వెంకటయ్య సభ్యులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆవరణలో మొక్కను నాటిన రైతు సంఘం నాయకులు వెంకట రామిరెడ్డి



హిందూపురం మేజర్ న్యూస్: రైతులు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగ భోగి, సంక్రాంతి, నీ పురస్కరించుకొని ప్రెస్ క్లబ్ ఆవరణంలో రైతు సంఘం నాయకులు వెంకట రామిరెడ్డి చేతుల మీదుగా దేవత వృక్షం కదంబా మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు ,సెక్రటరీ ప్రశాంత్ కుమార్ సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్‌ను కలిసిన పురం బిజెపి నాయకులు



హిందూపురం మేజర్ న్యూస్:- ధర్మవరం పట్టణంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన హిందూపురం బిజెపి నాయకులు. ఈ సందర్భంగా తిరుపతి బిజెపి ఇన్చార్జ్ పిడి పార్థసారథి, పట్టణ బిజెపి అధ్యక్షుడు ఉదయ్ కుమార్ తదితరులు మంత్రి సత్య కుమార్ ను కలిసి పుష్పగుచ్చాల అందించి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రితో కలిసి మకర సంక్రాంతి సంబరాల్లో పాల్గొని ఉత్సవాలు వీక్షించారు.తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు, ముగ్గులు పోటీలు, కబడ్డీ పోటీలు, ఎడ్లబండ్ల ప్రదర్శనలు వీక్షించి సంబరపడ్డారు.

## ఘనంగా భోగి సంబరాలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్:కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా సంక్రాంతి భోగి సంబరాలను సోమవారం ఘనంగా జరుపుకు న్నారు. పట్టణంలోనే కాకుండా పరిసర మండలాల్లో తెలుగు జాతికి వన్నెతెచ్చిన సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిం చుకున్నారు. తెల్లవారుజామున భోగి మంటలు వేసి చలి కాసుకున్నారు. అనంతరం తల స్నానాలు ఆచరించి కొత్త దుస్తులు ధరించారు. చిన్నారులు మొదలుకొని ఇంటిల్లపాది అందరూ తమ ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గులు వేయడం తో పాటు చిన్నారులు గాలిపటాలను ఎగురవేయడం జరిగింది. సంక్రాంతి సంబరాలలో మొదటి రోజు పట్టణవాసులు ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగు ప్రజల అత్యంత ముఖ్యమైన పండుగ సంక్రాంతి కాగా, దేవాలయాల్లో భక్తుల పూజలు నిర్వహించారు.

## టిడిపి నేత వెంకటస్వామికి నివాళులు అర్పించిన ముస్లిం ఐక్యవేదిక



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో సాధుచెట్టి సంఘం అధ్యక్షులు ప్రముఖ సామాజిక రాజకీయ నాయకుడు జేఈ వెంకటస్వామి ఆకస్మిక మరణం పై ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో ముస్లిం సామాజిక సేవకులు నివాళులు అర్పిస్తూ ఆయన సేవలను కొనియాడారు. అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యకోసం లక్షలాది రూపాయలు జేవీయస్ ఎడ్యుకేషన్ ట్రస్టు ద్వారా పుస్తకాలు పంపిణీ జిల్లా ప్రభుత్వ వైద్యశాల చైర్మన్ గా పేదలకు సేవలు కుల మతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాలతో మత సామరస్యం పరమత సహనం సోదర భావంతో అన్నదమ్ముల్లా హిందూ ముస్లిం సోదరులు ఐక్యత గా అన్నదముల్లా ఉండేటట్లు శాంతి సామరస్యాలతో మెలిగేవారని జేఈ వెంకటస్వామి ఆశయాలు వర్ధిల్లాలని నినాదాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హ్యూమనిజం అజ్మతుల్లా ఖాన్, షేక్ అస్లాం, టిప్పు సుల్తాన్, బ్లడ్ డోనర్ షేక్ షబ్బీర్, ఫాజిల్, జబీ, అంజాద్, జబీ, హస్నాబాద్, ఇంఛార్జి హైదర్ వలీ, రఫీక్, హసీబ్, ఆటోనగర్ ముస్తఫా, ఆదిల్, భేజా రియాజ్, రిజ్వాన్ తదితరులు నివాళులు అర్పించారు.

## వైకాపా జిల్లా సెక్రటరీగా మల్లాగుండ్ల భాస్కర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీగా తనను నియమించినట్లు ముదిగుబ్బ సీనియర్ నాయకులు భాస్కర్ తెలిపారు. మండలంలో వైకాపా పార్టీ సామాన్య కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి, పటిష్టతకు చేసిన కృషిని గుర్తించిన ధర్మవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆశీస్సులతో తనపై నమ్మకం ఉంచి జిల్లా సెక్రెటరీగా నియమించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకం వమ్ము కాకుండా పార్టీ అభివృద్ధికి పటిష్టతకు కృషి చేస్తానన్నారు.

## ప్రజలకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియ జేసిన మాజీ ఎమ్మెల్యే



కదిరి, మేజర్ న్యూస్:నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డి ప్రజలందరికీ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా ఏడాది పొడవునా ప్రజలందరూ భోగ భాగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. రైతాంగం పచ్చని కాయలతో, పాడిపంటలతో తులతూగాలని ఆకాంక్షించారు.

# స్వీయ జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాలు నియంత్రించవచ్చు

**– జిల్లా ఎస్పీ పి.జగదీష్**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రోడ్డు భద్రతా నియమాలు పాటించడం... స్వీయ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల దాదాపుగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించ వచ్చుని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. హెల్మెట్/ సీటుబెల్టు ధరించడంతో పాటు త్రిబుల్ రైడింగ్, ఓవర్లోడింగ్, డ్రంకన్ డ్రైవ్, తదితర ఉల్లంఘనలకు దూరంగా ఉండాలన్నారు.

**– గత వారం రోజుల్లో జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు**

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది గత వారం రోజులలో పేకాట, మట్కా, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకున్నారు. మట్కాకు సంబంధించి 5 కేసులు నమోదు చేసి 15 మందిని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 1,39,400/- ల నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట స్థావరాలపై



దాడులు నిర్వహించి 02 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 22 మందిని అరెస్టు చేసి రూ. 44,260/- నగదు సీజ్ చేశారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 2,881 కేసులు నమోదు చేశారు. రూ. 5,91,855/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 293 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 69 కేసులు నమోదు చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, భద్రత, రోడ్డు సేఫ్టీ, తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆటోల ఓవర్లోడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అప్రమత్తం చేశారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ....బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టిన పోలీసులు.

## సిల్వర్ పతకం సాధించిన పాత బాలాజీ విద్యార్థి




నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండల కేంద్రంలోని పాత బాలాజీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎస్. తాహిర్ జంపు రోప్ (డబల్ డిచ్ ) పోటీలకు ప్రస్తుతం ఈ నెల(జనవరి ) 5 నుండి 8 వరకు నేపాల్ దేశం లోని పొక్రా నగరంలో జరిగిన సౌత్ ఏషియన్ ఇంటర్నేషనల్ జంప్ రోప్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని (డబల్ డిచ్) ఈవెంట్ లలో సిల్వర్ మెడల్ పథకం సాధిం చారు. పాఠశాల యాజమాన్యం, బాలాజీ స్కూల్ డైరెక్ట్ పోలె వెంకట్ రెడ్డి, కరెస్పాండంట్ పోలె స్వర్ణలత, ఉపాధ్యాయ బృందం, తల్లి షేక్ మెహతాజ్,ఇండియన్ సెక్రటరీ షాజాద్ ఖాన్ , స్టేట్ సెక్రటరీ సుబ్బయ్య జిల్లా సెక్రటరీ నరసింహ నాయక్ పీఈటీ హనీఫ్ నల్లమాడ గ్రామ ప్రజలు తదితరులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించారు.

## పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని బత్తలపల్లి గ్రామం నిరుపేదలకు శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ఆర్జీ రత్నాకర్ పేదలకు ఒక జత బట్టలు సరుకులను అందజేశారు. బత్తలపల్లి గ్రామంలోని ఆర్డిటి పాఠశాల లో సోమవారం నాడు భోగి పండుగ సందర్భంగా పేద ప్రజలకు ఆస్ట్రేలియా న్యూజిలాండ్, దేశాలకు చెందిన సత్యసాయి భక్తుల ఆర్థిక సాయంతో సత్యసాయి ట్రస్టీ రత్నాకర్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులు, చీరలు,పంచలు అందజేశారు. గ్రామంలోని 108 కుటుంబాలకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి ట్రస్టీ రత్నాకర్ మాట్లాడుతూ ప్రపంచమంతా సత్యసాయి భక్తులు నిండి ఉన్నారని బాబా ఆశీస్సులు పొందేందుకు లక్షలు ఖర్చు పెట్టుకుని పుట్టపర్తి బాబా సన్నిధికి వస్తుంటారని, ఎందరో స్వదేశీ, విదేశీ భక్తులు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తుంటారని గుర్తు చేశారు. అందరూ సేవా మార్గంలో నడవాలని గ్రామ ప్రజలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి విదేశీ భక్తులు, ట్రస్ట్ సభ్యులు బత్తలపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సంక్రాంతి శుభాకాంక్షలు

**– ఈ పండుగ భోగ భాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్ష**

**– సంక్రాంతి ప్రతి ఇంట కొత్త వెలుగులు తీసుకొస్తాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అని, ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. సంక్రాంతి పండుగను మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు సంక్రాంతి పండుగను పొంగలి, పిండి వంటలతో, పితృ దేవతలు, దేవుళ్ల పూజలతో, మూడవ రోజు కనుమ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలన్నారు. రైతుల జీవితాల్లో నిత్య సంక్రాంతులను కొనసాగించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో వచ్చే సంక్రాంతికి రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. అర్బన్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటా ఈ పండుగ వెలుగులు నింపే విధంగా దేవున్ని ప్రార్థిస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## అనంతేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం అనంతేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ఆరుద్ర నక్షత్రం పౌర్ణమి భోగి పండుగ కలగలిసి అత్యంత శుభకరమైన నక్షత్రం తిథి 110 సంవత్సరాల తర్వాత మరల వచ్చిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటి సోమవారాలు చేసిన పుణ్యఫలితం ఈ ఒక్క రోజే దక్కుతుందని, భక్తులతో అనంతేశ్వర స్వామికి పంచామృతాభిషేకం గంగాభిషేకం పుష్పార్చన అనంతరం మహా మంగళహారతి ఇచ్చారు. భక్తుల స్వహస్తాలతో స్వామివార్లకు ఏ అభిషేకాలు చేయించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూటూరు అరవింద్, వైస్ ప్రెసిడెంట్ దేవరాజు, కలవల మల్లికార్జున, సురేష్ చెన్నకేశవులు చిందనూరు ప్రసాద్ లక్ష్మీనారాయణ విశ్వనాథం గుప్త జూటూరు మహేష్ బాబు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## సంక్షేమం, అభివృద్ధే టిడిపికి బలమైన పునాది

**– సమావేశంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు**



రాయదుర్గం, మేజర్ న్యూస్: స్వర్గీయ నందమూరి తారక రామా రావు వర్ధంతి సందర్భంగా ఈనెల 18న రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని లోని ఆయన నివాసంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని బళ్లారి రోడ్డులో గల సీతారామాంజనేయ కళ్యాణమండపంలో 18 వ తేదీ శనివారం ఉదయం తొమ్మిది గంటలకు శిబిరం ప్రారంభమవుతుందన్నారు. రాయదుర్గంలో కనీ సం 500 మందితో రక్తదాన శిబిరం నిర్వాహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియచేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే తలంపుతో ఉచ్చిత రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతోం దన్నారు. రామారావు తన పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేయగా 1995లో చంద్రబాబు అధికారంలోకి వచ్చాక అభివృద్ధిని జోడించారన్నారు. ఆయనకు చేదోడు, వాదోడుగా ప్రతి ఒక్కరు నిలవాలని కోరారు. శిబిరానికి హాజరై రక్తదానంతో తోటివారికి సాయపడా లని విజ్ఞప్తి చేశారు. అలాగే "సంక్రాంతి "పండుగ అందరి కుటుంబాల్లో చీకట్లు పారద్రోలి వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు పాలనలో మన రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధితో మరింత ముందడుగు వేస్తోందని సూచిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు టంకశాల హనుమంతు , పురుషోత్తం పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే సంక్రాంతి శుభాకాంక్షలు



కదిరి, మేజర్ న్యూస్: కదిరి నియోజకవర్గం ప్రజలందరికీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలు వెల్లు విరయాలని, సంక్రాంతి, కనుమ పండుగలు ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తెలుగువారి అతి పెద్ద పండుగ సంక్రాంతి పండగ.. నూతన ఉత్సాహంతో ప్రజలు పండుగను జరుపుకోవాలన్నారు.

# ప్రజల పక్షాన పోరాటం చేసేదే సిపిఐ



**- శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజల పక్షాన పోరాటం చేసేదే సిపిఐ అని, పోరాటాల ఫలితాలలో ప్రజలకు సరైన న్యాయమును చేకూర్చడం జరుగుతుందని శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలంలో ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి తో పాటు నియోజకవర్గంలోని సిపిఐ నాయకులు కార్యకర్తలు కలిసి 2025 సిపిఐ క్యాలెండర్ విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే నూరు సంవత్సరాలు చరిత్ర కలిగిన సిపిఐ దేశస్థాయిలో రాష్ట్రస్థాయిలో ఎన్నో విజయాలను సాధించి రాజ్యాల మన్నలను చూర గున్నదని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ శ్రామిక వర్గ పార్టీ అని అది కార్మికుల రైతుల శ్రమజీవులతో కూడిన స్వచ్ఛంద సంస్థ అని తెలిపారు. సోషలిజం కమ్యూనిజం సిద్ధాంతాలకు అంకితమైన మేధావి వర్గాలు ఇతరులతో కూడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని న్యాయబద్ధమైన సోషలిస్టు సమాజ లక్ష్యసాధనకు కట్టుబడి ఉందని తెలిపారు. సిపిఐ పార్టీ ప్రజలతో రోజువారి సంబంధాలు పెట్టుకుని తన పరిధిలో పార్టీ కార్యకలాపాలను అభివృద్ధి చేసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరంతర ప్రక్రియపై పోరాటం చేసేదే సిపిఐ అని వారు స్పష్టం చేశారు. సిపిఐ చరిత్ర పోరాటాలు త్యాగాలు ఎన్నో చేసిందన్నారు. నూరు సంవత్సరాలు చరిత్ర కలిగిన సిపిఐలో జరిగిన కాలమంతా పోరాటాలు, త్యాగాల చరిత్ర, దేశం కోసం ప్రజల కోసం గొప్ప పోరాటాలు చేసిందని తెలిపారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు రక్తము, స్వేదం చిందించిన తర్వాతనే మనం పురోగతిని సాధించడం జరిగిందని తెలిపారు. దేశం, రాష్ట్రం నలుమూలల నుంచి అంకితభావం గల కమ్యూనిస్టులంతా సమీకృతులై సిపిఐని స్థాపించుకోవడం జరిగిందన్నారు. సిపిఐ స్థాపన తర్వాతనే మన స్వాతంత్ర పోరాటం మార్గం గొప్ప మార్పు రావడం జరిగిందని తెలిపారు. స్వాతంత్య పోరాటంలో సిపిఐ అగ్ర భాగాన నిలిచిందన్నారు. ఉద్యమం మన పార్టీ ప్రణాళికకు భిన్న సైధాంతిక భావాజాలముల అంతర్గతంగా అనుసంధానమైన పాత్ర వహించడం జరిగిందని తెలిపారు. కార్మికులు, కర్షకులు, మహిళలు, అనగారిన వర్గాల సమస్యలను, బాధలను ఎలగెత్తడం కోసమే మన పార్టీ ఉందన్నారు. ప్రజా ఐక్యతకు సిపిఐ పునాది అని, భారత స్వాతంత్రానికి ముందు ఆ తర్వాత జరిగిన ఉద్యమాలలో భారత కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని అన్నారు. ప్రజల కష్టాలపై దృష్టి సారిస్తూ వారికి న్యాయమ అందించడమే లక్ష్యంగా సిపిఐ నేడు నూరు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషదాయకం అని తెలిపారు. సిపిఐ క్యాలెండర్లు ప్రతి కార్యకర్త నాయకుల్లో ఉండడం వల్ల ఎంతో ఉత్తేజాన్ని కలిగిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మధు, చేనేత కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జింక చలపతి, సిపిఐ మండల కార్యదర్శి మండల వెంకటేష్, బత్తలపల్లి సిపిఐ నాయకుడు కాటమయ్య, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి రామకృష్ణ, సత్యనారాయణ, సత్యప్ప, రామదాసు, వెంకటప్ప, ఆదెప్ప, నాగరాజుతో పాటు ఏఐటియుసి నాయకులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రంజన్ మిశ్రా అర్జీల స్వీకరణ కార్యక్రమానికి సమాయత్తం కండి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ ను నియమించడం జరిగింది. కమిషన్ అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా అనంతపురం పట్టణం లోని కలెక్టర్ కార్యాలయం నందు ఏకసభ్య కమిషన్ ఈ నెల 20వ తేదీన ఎమ్మార్పీఎస్ దళిత ప్రజా సంఘాల నుండి వినతులు స్వీకరణ మరియు జిల్లాలోని మాదిగలు పడుతున్నా ఇబ్బందులు పై వినతులు స్వీకరణ కార్యక్రమం వుంటుంది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా వ్యాప్తంగా సమాయత్తం చేసి వర్గీకరణ సక్రమంగా అమలు పరిచే భాగంగా గుంతకల్లు నియోజకవర్గం ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ సి నరసింహులు మాదిగ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని అంబేద్కర్ నగర్ కమ్యూనిటి హాల్ నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాలుగా మాన్య మందకృష్ణ మాదిగ గారు పోరాటం చేసి వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. ఇప్పుడు మన జాతి జాగ్రత్తగా వుండే అవసరం వుంది ఎందుకంటే కులగణన అనేది గత ప్రభుత్వంలో తప్పుల తడకగా చేయడం జరిగింది. నిజమైన మాదిగలకు అన్యాయం జరిగే అవకాశం వుంది కాబట్టి ఈ నెల 20వ తేదీన జరుగు రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ వినతుల కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గంలో ప్రతిగ్రామం నుండి మాదిగలు తరలిరావాలి తరలని, వచ్చి స్థానిక సమస్యల పై వినతులు ఇవ్వవలసిందిగా కోరుచున్నామన్నారు. అలాగే దళిత సంఘాలను కూడా కోరుతున్నా ప్రతి ఊరువాడా కదిలిరావాలని పిలిపిస్తున్నాను. మనందరం ఎకం కావాలి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా రాయలసీమ దళిత సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు తగరం రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కెవెల్ స్వామిదాస్ మాదిగ ఎస్సీ ఎస్టీ రక్షణ సమితి అధ్యక్షుడు ఎం మహేంద్ర, ఎమ్మార్పీఎస్ మండల గౌరవ అధ్యక్షులు బాలాంజనేయులు, బిజేపి నాయకులు బండారు కృష్ణమూర్తి, కేశవ ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఆనంద్, దాసరి, రవికుమార్, కసాపురం గ్రామ అధ్యక్షులు మోహన్, రమేష్, జయరామ్, రాజు, చిన్న శరత్, పవన్, ఎం రాజు, పక్కీరప్ప, శేఖర్ మండల కన్వీనర్ కున్నీ పామిడి మండలాధ్యక్షుడు లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.



# కబడ్డీ పోటీల్లో ఆర్డిటి జట్టు విజయం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పాత ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన కబ్బడ్డి పోటీలలో అనంతపురంకు చెందిన ఆర్డిటీ టీం గెలివగ, బెంగళూరు కి చెందిన జైకిసాన్ టీం రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగ సోమందేపల్లి స్పోర్ట్స్ క్లబ్ అద్యక్షులు డిసి అశోక్ మాట్లాడుతు 2017 ఈ స్పోర్ట్స్ క్లబ్ ప్రస్థానం మొదలైందని, దీని ద్వారా వాలీబాల్, సాఫ్ట్ బాల్, కబ్బడ్డి పోటీలను నిర్వహిస్తున్నామని, సోమందేపల్లి ప్రజలు, కమిటి సభ్యుల సహకారంతో ఇంత పెద్ద కార్యక్రమం దిగ్విజయంగ నడుపుతున్నామని,ఈ పోటిల్లో పాల్గోన్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగ వచ్చిన ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, ఇటువంటి కార్యక్రమంను ఈ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందుకు కమిటి వారికి అభినందన లన్నారు. అనంతరం డిసి అశోక్, యస్ఐ రమేష్ బాబు, సోమందేపల్లి స్పోర్ట్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు గట్టా మంజునాథ్ కబ్బడ్డి లో గెలిచిన అనంతపురం ఆర్డిటి టీం, రన్నరప్‌గా నిలిచిన బెంగళూరు కి చెందిన జై కిసాన్ టీంలకు ట్రోఫితో పాటు, రూ.15వేలు, రూ.10వేల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో పీఈటి విజయరామారావు, మారుతి, హరి, మణి, సురేష్, సుధీర్, ఆదిల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు వేసిన ముగ్గుకు ముగ్ధుడైన నీరుగంటి చంద్రా



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పెనుకోండలో సోమవారం స్థానిక మంత్రి సవిత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగ ముగ్గుల పోటిలలో పెనుకోండలోని బోయగేరికి చెందిన పవన్ కళ్యాణ్ అనే బాలు డు ముగ్గుల పోటీలో పాల్గోని, తన ప్రతిభతో ముగ్గు వేశాడు. ఆడవా రికి సమానంగ ఎంతో అందమైన ముగ్గు వేసి అందరిని ఔరా అనిపించాడు. హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ ఈ ముగ్గును చూసి ముగ్ధులయ్యారు. ఆ బాలుడితో మాట్లాడి తన ప్రతిభను అభినం దించారు. అనంతరం ఆ పిల్లాడు ముగ్గు వేస్తున్న తీరును దగ్గరుండి గమనించారు.

## మాజీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి, అనంతపురం జిల్లా ఇన్చార్జ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి సోమవారం తిరుపతి లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తాడిపత్రి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం.

# తిరుమలలో తొక్కిసలాట మృతులకు చెక్కుల పంపిణి

### - విశాఖ జిల్లాలో నాలుగు కుటుంబాలకు చెక్కులను అందచేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు



మడకశిర, మేజర్ న్యూస్ : కోట్ల మంది ఆరాధ్య దైవం అయినా ఆ కలియుగ వైకుంఠ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో దురదృష్టవశాత్తు ప్రాణాలు పోగొట్టుకున్న ఆరుగురిలో నలుగురి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ. 25లక్షలు చొప్పు చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని టీటీడీ బోర్డు సభ్యులు ఆదివారం హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మరియు స్థానిక ఎమ్మెల్యేలు మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. విశాఖజిల్లా నర్సీపట్నం మండల పరిధిలోని పెదబోడిపల్లిలో నాయుడుబాబు కుటుంబం, కంచరపాలెంలో శాంతి కుటుంబం, తాటిచెట్లపాలెంలో లావణ్య కుటుంబం అదేవిధంగా మద్దెలపాలెంలో రజనీ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థికసాయంగా ఒకొక్క బాధిత కుటుంబానికి 25 లక్షలరూపాయల చెక్కులను అందించారు. అనంతరం భాదిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం మరియు టీటీడీ బోర్డు అన్ని విధాలుగా అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మరియు టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, టీటీడీ బోర్డు సభ్యులు ఎం.ఎస్.రాజు, జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, జంగా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ మంద జగన్నాథం మృతికి సంతాపం



శింగనమల,మేజర్ న్యూస్ : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచిన నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథంకు ఎమ్మార్పీయస్ ,ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు.ఆయన చిత్ర పటానికి పూలహారం వేసి ఘనంగా నివాలర్పించారు.ఈ సందర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మంద జగన్నాథం లోక సభ సభ్యులుగా నాగర్ కర్నూల్ నుండి నాలుగు సార్లు ఎంపీగా ఎన్నికవ్వడం గొప్ప విషయమని తెలియజేశారు. ఆయన ఎంపీగా ఉన్నంతకాలం ఎస్సీ వర్గీకరణపైన పార్లమెం టులో గళం విప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు శంకర్, హనుమంతరావు, బండారు కదిరప్ప, బండారు చంద్ర, నాగభూషణ, మన్నేపాకుల రమేష్, బానాసి శీనా, అశోక్ కుమార్, దేవర పుల్లన్న, సాకే నరసింహులు, ఎగ్గిడి రామన్న, సోమలదొడ్డి నాగరాజు, శింగనమల మండల ఇంఛార్జ్ ఓబు లేసు, బికేయస్ మండల అధ్యక్షుడు నరసింహులు, నాగేంద్ర, కుళ్ళాయప్ప పాల్గొన్నారు.



పుష్య మాసం శుద్ధ పౌర్ణమి సందర్భంగా సోమవారం అనంతపురం మూడవ రోడ్డు శిరిడి సాయిబాబా దేవాలయంలో భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

# ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి డా.మందా జగన్నాథం సహకారం మరువలేనిది

### - ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సాగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మాజీ ఎంపీ, డా. మంద జగన్నాథం అందించిన సహకారం మరువలేనిదని ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నాయకులు కొనియాడారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మంద జగన్నాథం ఆదివారం హైదరాబాదులోని ఓ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. సోమవారం నగరంలోని జిల్లా ఉపాధ్యాయ భవన్ లో ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యాయ భవన్ లో మంద జగన్నాధం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుండి నాలుగు సార్లు ప్రజా ఆమోదంతో ఎంపీగా మంద జగన్నాధం ఎన్నికయ్యారని. ఆయన ఎంపీగా ఉన్నంతకాలం ఎస్సీ వర్గీకరణపైన పార్లమెంటులో గళం విప్పారని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని ఒప్పించడంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఎంపీగా ఉన్నంతకాలం ఢిల్లీలోని తన నివాసాన్ని ఎమ్మార్పీఎస్ కార్యాలయంగా మార్చి, మాదిగ జాతికి సేవలు అందించినటువంటి ఘనత మంద జగన్నాథంకు దక్కుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు ఉద్యమపరంగా అనేక సందర్భాల్లో సహాయ సహకారాలు అందించారని,.గ్ పుట్టి పెరిగిన కులం కోసం, సమాజం కోసం ఆయన పడిన తపన అసమాన్యమైనదన్నారు.



త్వరలోనే ఎస్సీ వర్గీకరణ అమలు కాబోతున్న సమయంలో డాక్టర్ మంద జగన్నాధం లేకపోవడం బాధాకరమని, ఆయన ఆశయాల సాధన కోసం మాదిగ జాతి ఉద్యమం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంతరావు, ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, శ్రీ సత్యసాయి జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి నాగభూషణ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నేపాకుల రమేష్, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు బానాసి శీనా, ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు సాకే నరసింహులు, ఎగ్గిడి రామన్న, సోమలదొడ్డి నాగరాజు, శింగనమల మండల ఇన్ ఛార్జ్ ఓబులేసు, బి కే ఎస్ మండల అధ్యక్షుడు నరసింహులు, యువసేన మండల అధ్యక్షులు నాగేంద్ర, కుళ్ళాయప్ప పాల్గొన్నారు.

# 19న విజయవాడలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన మహాసభను జయప్రదం చేయండి

### - గిరిజన ప్రజా సమాఖ్య ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం నాగులగుడ్డం తాండా గ్రామంలో గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి. మల్లికార్జున నాయక్ ఆధ్వర్యంలో గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 19న గిరిజన ఆదివాసి సమ్మేళన సభ విజయవాడ వేదికగా నిర్వహిస్తున్నట్లు మల్లికార్జున నాయక్ తెలిపారు.తాండా గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం గిరిజనులతో కలిసి సభ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీపీయస్ జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జున నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ నాయక్‌లు మాట్లాడుతూ అట్టడుగున నివసిస్తున్న గిరిజనులంతా ఏకమై ఐక్యమత్యంతో ఉండి సంకటితం కావాలని తెలిపారు. మన హక్కులను కాపాడుకునేందుకు మనమే ఉద్యమించాలన్నారు. గిరిజన ప్రజా సమాఖ్య,గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలని వారు గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, ఏపీ రాష్ట్ర ఎస్టీ



కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్ రావు, సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, కేరళ ఐజి లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ , ప్రముఖ నేతలు హాజరవుతారని తెలియజేశారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో గిరిజన కళాబృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.గిరిజన ప్రజల జీవన ప్రమాణం స్థాయిని పెంచే లక్ష్యంతో గిరిజనుల ఆత్మగౌరావానికై జరిగే గిరిజన ఆదివాసి సమ్మేళన సభకు వేలాదిగా గిరిజన ఆదివాసిలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాగులగుడ్డం వెంకటరమణ,ఆంజనేయులు, లక్ష్మానాయక్ ,లచ్చా నాయక్, ఆది నాయక్ ,చక్రి నాయక్ ,రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్యకు సార్థకత ఉంటుంది

### -పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ ఉపాధ్యాయులు వేణు గోపాల గుప్త

పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఊటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం సాయంత్రం 1995-96 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ ఆరాధ్య అధ్యక్షత వహించి ఊటుకూరు పాఠశాలలో పూర్వ విద్యార్థులు విరివిగా తాము చదివిన పాఠశాలను ఉపాధ్యాయులను స్మరించుకొని సత్కరిస్తున్నారన్నారు.సంవత్సరంలో కనీసం 3-4 ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ పాఠశాలకు ఏదో విధంగా సహకరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వేణు గోపాల గుప్త మాట్లాడుతూ మారుమూల గ్రామంలో జన్మించి ఉన్నత స్థాయిలో రాణిస్తున్న విద్యార్థులను అభినందించారు.28 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు తాము చదివిన పాఠశాలలో అప్పటి పూర్వ ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సత్కరించడం వారికి ఉపాధ్యాయుల పట్ల ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుందన్నారు. పూర్వ విద్యార్థులకున్న గురుభక్తికి పూర్వ ఉపాధ్యాయులంతా హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూర్ మహమ్మద్, పూర్వ విద్యార్థులు ఆంధ్రరత్నం అశోక్ కుమార్, రామచంద్ర, రామాంజినేయులు, కట్ల నరసింహమూర్తి,లవీన్ కుమార్




రెడ్డి,ప్రకాష్,శివ కుమార్, పుష్పావతి, మంగమ్మ, రాజేశ్వరి, ఉషారాణి, సరోజమ్మ, సుజాత, శాంతమ్మ, ఈశ్వరప్ప, శివ శంకర్, లక్ష్మణ్, అల్తాఫ్, నాగరాజు, ఆనంద్, సుధాకర్ రెడ్డి, శ్రీరాములు, శివప్ప, శంకరప్ప, సుబ్రమణ్యం, కోదండరామయ్య, శివ శంకర్,ప్రభాకర్ రెడ్డి,హనుమంత రాయుడు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం పూర్వ విద్యార్థులంతా సామూహికంగా గురువులకు పాదాభివందనం చేశారు.వారికి వీడ్కోలు పలుకుతూ గేటు బయటి వరకూ విద్యార్థులంతా గురువుల వెంట నడిచారు.

## ప్రజాకవి వేమన జయంతిని 19న ఘనంగా నిర్వహిద్దాం..

### – ఏపి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రజా కవి మహా యోగి వేమన జయంతిని పురస్కరించుకొని ఈ నెల 19వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా వేమన జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నరేష్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేమన రచించిన పద్యాలు ఎంతో గొప్పవి. కులమతాలకతీతంగా ఆయన పద్యాలకు ఇప్పటికీ మంచి ప్రాచుర్యం ఉంది. వేమన రాసిన పద్యాలను ఇంగ్లీషులో కూడా అనువదించారు. వర్షానికి తడవని వారు వేమన పద్యాలు వినని వారు తెలుగువారిలో ఉండరు. ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం పోరాట ఫలితంగా వేమన జయంతిని గతంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. కావున ఇప్పుడున్న ప్రభుత్వం వేమన జయంతిని ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి బంధువులు, వేమన భక్తులు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం శ్రేణులు జనవరి 19వ తేదీ వేమన జయంతిని అన్ని ప్రాంతాలలో నిర్వహించాలని తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నల్లమాడ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపల్లి రామాపురం గ్రామానికి చెందిన భోగన్న గారి పెద్దన్న (42) సంవత్సరాలు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు,బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాలు ఎలా ఉన్నాయి. భార్య రాధమ్మ, భర్త పెద్దన్న ఇరువురు గొడవపడి భార్య రాధమ్మ పుట్టింటికి వెళ్లిపోవడంతో మనస్తాపం చెంది ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలిపారు. పెద్దన్న కుమారుడు అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని శివ పంచనామా నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా నిర్వహించి స్వగ్రామానికి మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు. మృతి చెందిన పెద్దన్నకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## విద్యుత్ బిల్లులభారం తగ్గించాలి : సీఐటీయు

### – భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు కలసి విద్యుత్ బిల్లును భోగి మంటల్లో తగుల పెట్టడం జరిగింది.సిపిఎం,సిఐటియు, ,రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల పిలుపు మేరకు సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, వివి రమణ మాట్లాడుతూ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ట్రూ అప్, సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని ,స్మార్ట్ మీటర్లు పెట్టవద్దు అని ,అదానీ విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలని ,విద్యుత్ వినియోగదారుల రైతు ,కార్మిక ,ప్రజాసంఘాలు ఆద్వర్యం లో భోగిమంటల్లో విద్యుత్ బిల్లుల దగ్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ కుళ్లాయప్ప, శ్రీరాములు, పంచాయతీ కార్మికులు, అంజనప్ప, నాగమ్మ, నిర్మల, శ్రావణి, లక్ష్మీ నరసమ్మ, లక్ష్మీదేవి, ఓబులమ్మ, సాలెమ్మ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిమేకులపల్లిలో సంక్రాంతి సంబరాలు



తాడిమర్రి, మేజర్ న్యూస్ : మర్రిమేకలపల్లి లో చిత్రావతి డ్యాం నిర్మాణంలో లో భాగంగా నిర్వాసితులైన ఎస్సి కాలనీ వాసులు సోమవారం నాడు నిజమైన సంక్రాంతి మాకు వచ్చింది అని సంబరాలు చేసుకున్నారు గత వైసిపి ప్రభుత్వంలో వారికి ఇల్లు కోల్పోయి నిర్వాసితులైన వారికి ప్రభుత్వ పునర్నిర్మాణ పిల్ల కోసం ఎలాంటి సహాయము అందించలేదని అందించకుండా అడ్డుకున్నారు అని ఎస్సీలు అంటే వారికి వారికి చులకన గా చూశారని అయితే కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు పరిపాలనలో వైద్య విద్య ఆరోగ్య శాఖ మాత్యులుసత్య కుమార్ చొరవతో మరి మేకలపల్లి ఎస్సీ కాలనీ వాసులకు 98 మందికి రూ 10 లక్షలు చొప్పున చెక్కులు వచ్చినట్లు అయితే మాకు గత కొన్ని సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు ఆర్థిక వ్యయ ప్రయాసలు అనుభవించే వారమని అయితే కూటమి ప్రభుత్వం మాకు చేయూతనందించి మాకు ఈ సంక్రాంతి నిజమైన సంక్రాంతిగా సంబరాలు చేసుకునే అవకాశం కల్పించిందని వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వైద్య విద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ,ధర్మవరం తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, దళిత యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ ,వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి వారు కృతజ్ఞతలు తెలిపారు మాజీ ఎంపీటీసీ గంగయ్య ఆధ్వర్యంలో గ్రామంలో బాణాసంచా పేలుస్తూ షేరి డ్రమ్స్ కొడుతూ గ్రామస్తులు మహిళలు బాలికలు చిన్నారులు పెద్ద ఎత్తున నృత్యాలు చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అయితే ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వానికి మేము రుణపడి ఉంటామని ఈ సందర్భంగా మాకు పునర్నిర్మాణం కోసం రూ 10 లక్షలు అందించిన కూటమి ప్రభుత్వానికి మా కుటుంబాలు అబిమానంగా ఉంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ గంగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాకు ఇల్లు కోల్పోయి బాధితులైనప్పటికీ మాకు పునర్నిర్మాణం కోసం సహాయం అందించలేదని అయితే మేము మా కుటుంబాలు చాలా తీవ్రంగా ఇబ్బందులు పడి వేరే గ్రామాలకు వలస వెళ్లి జీవితాలు వెళ్లిబుచ్చామని, అయితే కూటమి ప్రభుత్వం మాకు ఈ పునర్నిర్మాణం సహాయం చేసి మాకు బాసటగా నిలిచిందని కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు మా అభినందనలు తెలుపుతున్నామని చెప్తారు. ఈ కార్యక్రమంలో సివి నాయుడు, డి రమణయ్య, ఏ రమేష్ బాబు, ఏం శంకర్ ,బి కుల్లా యప్ప ,పెద్ద బాలప్ప ,శివయ్య, రామాంజనేయులు, ఆదినారాయణ, సంజీవులు, తోటప్ప, శివ చిన్న కుల్లాయప్ప, చైతన్యకుమా,ర్ నాగార్జున, మాజీ బిజెపి మండల అధ్యక్షులు పోతలయ్య, భారీ ఎత్తున మహిళలు చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలపై భారం వేయడమే కూటమి లక్ష్యమా?

### – సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున



రాయదుర్గం, మేజర్ న్యూస్: ఆదానికి లాభాలు చేకూర్చి, ప్రజలపై భారాలు వేయడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమా అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం భోగి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలపై పెంచుతున్న విద్యుత్ చార్జీలు పెంపుదలకు వ్యతిరేకంగా పట్టణంలోని శాంతినగర్లో పార్టీ నాయకులతో కలిసి భోగిమంటను వెలిగించి ,అ భోగిమంటల్లో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ బిల్లులను వేసి దహనం చేసి ,తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం తరహాలో ఆర్థిక నేరస్థుడైన ఆదానితో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలని, లాభాలేమో ఆదానికి బారాలేమో ప్రజలకా అంటూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున మాట్లాడుతూ, గత ప్రభుత్వం అవలంబించిన విధానాలనేఈ ప్రభుత్వం కూడా అవలంబిస్తూ సామాన్య ప్రజలు భరించలేని విధంగా విద్యుత్ చార్జీలను పెంచి, ప్రజలపై భారాలను మోపడాన్ని సీపీఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే ఎటువంటి విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, అవసరమైతే పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని చెప్పిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆచరణలో మాత్రం ఇచ్చిన హామీని పక్కనపెట్టి ప్రజలపై , కార్మికులపై, కష్టజీవులపై గత ప్రభుత్వం మాదిరిగానే విపరీతమైన విద్యుత్ భారాలను మోపుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్రంలో ప్రజలకు ఉపాధి లేక తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, అలాంటి ప్రజానీకానికి ఉపాధి అవకాశాలను కల్పించాల్సిన ప్రభుత్వం ఆ రకంగా చొరవ తీసుకోకుండా, బడా కార్పొరేట్ విద్యుత్ సంస్థలకు లాభాలను చేకూర్చేందుకు ప్రజలపై ఈ రకంగా భారీ ఎత్తున విద్యుత్ చార్జీలను పెంచడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మా బాధలు మా కష్టాలు తీరుతాయని ఆశించిన రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తంచేశారు. కావున ఇప్పటికైనా టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, నిజంగా ప్రజా శ్రేయస్సు కోసం పనిచేయాలనే చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆదానితో కుదుర్చుకున్న స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలను ,రైతులను ,కార్మికులను కలుపుకొని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఎన్. నాగరాజు, ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు , తిమ్మరాజు, హనుమంతు, ఆంజనేయులు, రమేష్ , తిప్పేస్వామి , బాబు, మల్లికార్జున, రామంజి, నాగ, రవి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ఉత్సవాలలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం..

### – క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర వైజాగ్ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం పట్టణంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లాల నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ డైరీ ని మంత్రి సత్య కుమార్ యాదవ్ బిజెపి అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సలహాదారు వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అనంతపురం జిల్లా ప్రధానకార్యదర్శి ఎర్రిస్వామి, సత్య సాయి జిల్లా ప్రధానకార్యదర్శి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్,రమేష్,జిల్లా సలహాదారులు అన్నం అరవింద్, కార్యదర్శులు వరదరాజులు, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిక్కిరప్ప,పోతులయ్య, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, ఈశ్వరయ్య, మనోహర్, శ్రీనివాసులు, శంకర్, వివిధ మండలాలకు సంబంధించిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆపస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ బెస్ట్ న్యూస్ రిపోర్టర్ అవార్డు గ్రహీత నేత్రకు హిందూపురం ప్రెస్‌క్లబ్‌లో ఘన సన్మానం

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో రెండవ సారి జాతీయ బెస్ట్ న్యూస్ రిపోర్టర్ అవార్డు అందుకున్న టీవీ9 న్యూస్ ప్రజెంట్ నేత్ర కు సోమవారం ఘనంగా సన్మానించారు. స్థానిక మున్సిపల్ పరిధిలోని మోడ్రన్ కాలనీ వాసి మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి కుమార్తె జి.నేత్ర సామాన్య కుటుంబంలో జన్మించి, హిందూపురం ఎంజీఎం పాఠశాల లో విద్యను అభ్యసించిన ఆమె అంచలంచలుగా ఎదిగి ప్రముఖ టీవీ ఛానల్ టీవీ9 న్యూస్ ప్రెజెంటర్ గా పనిచేస్తూ జాతీయ అవార్డు అందుకున్న శుభ సందర్భంగా హిందూపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్దలు రైతు సంఘం అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ నాయుడు ,లైఫ్ వరల్డ్ ఉదయ్,చైతన్య గంగిరెడ్డి, లేపాక్షి మండలం వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నేత్ర మాట్లాడుతూ ఎన్నో కష్టాలు అవమానాలు ఎదుర్కొని ఈరోజు ఈ స్థాయికి రావడం హిందూపురం వాసిగా చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. హిందూపురం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో హిందూపూర్ వాసి అయిన నన్ను గుర్తించి ఘనంగా సత్కరించడం చాలా అభినందనీయ మని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు,ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ కుమార్, సీనియర్ పాత్రికేయులు రాంప్రసాద్, టీవీ9 జర్నలిస్ట్ చంద్రశేఖర్ రెడ్డి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన భాస్కర్ రెడ్డికి ఘన సన్మానం

తనకల్లు, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్సీపి ఉపాధ్యక్షులుగా తనకల్లు మండలం చీకటిమానిపల్లికి చెందిన బైక్ భాస్కర్ రెడ్డిని ఎన్నిక చేయడం సంతోషించదగ్గ విషయం అని వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు. సోమవారం వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు బైక్ భాస్కర్ రెడ్డి ని పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి దృశ్యాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పై, హక్కుల పై పోరాటాన్ని ఐక్యమత్యంతో కొనసాగిస్తామన్నారు. వైకాపా బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, వైకాపా జిల్లా, నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మహిళా కన్వీనర్ విజయలక్ష్మి, బిసి నాయకురాలు లక్ష్మీదేవి, దేశాయి భక్తవత్సల రెడ్డి, సంజీవరెడ్డి, గణేష్ రెడ్డి, కడపల మాధవరెడ్డి, సర్పంచ్ చిన్నపరెడ్డి, సుకుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి, మల్లికార్జున నాగభూషణ్ రెడ్డి, బిఎస్ నిజాం, చిదానంద రెడ్డి, ఎంపీటీసీ హిమదర్ రెడ్డి, శ్రీకంఠ రెడ్డి, యువ నాయకులు రాందేశై సమరసింహారెడ్డి, ఆది, నరేంద్ర, సూరి, గిరిబాబు, రెడ్డి పీర, బత్తల కిష్ట ప్రవీణ్, నరసింహులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# కనకదాస జయంత్యోత్సవం

### – కురుబ సంఘం రాష్ట్ర జనరల్ బాడీ మీటింగ్ ను విజయవంతం చేయండి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** మదనపల్లి లోని రాంతులసి కళ్యాణమండపం లో జనవరి 23 వ తేది న రామ్ తులసి కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు జరుగుతున్నటువంటి 537 వ కనకదాస జయించోత్సవము, రాష్ట్ర కురుబ సంఘం జనరల్ బాడీ మీటింగ్ ని విజయ వంతం చేయాలని కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. సోమవారం అనంతపురం ఆర్ అండ్ బి సమావేశ మందిరంలో రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ జయంతోత్సవమునకు ముఖ్య అతిథులుగా కర్ణాటక , ఆంధ్ర ప్రదేశ్ నుంచి మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు, షెప్పర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ జాతీయ నాయకులు, రాష్ట్ర కుల పెద్దలు , నాయకులు అందరూ పాల్గొంటున్నారు . కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా తిరుపతిలో ఒక ఎకరా స్థలం కేటాయించి కనక భవనం నిర్మాణమునకు



నిధులు కేటాయించాలని , గుడికట్ల పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలని, గొర్రెలకు గొర్రెల కాపర్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, తెలంగాణ తరహాలో గొర్రెల మేకలను సబ్సిడీతో పంపిణీ చేయాలని , టిటిడి బోర్డులో కురుబలకు ప్రాధాన్యత కల్పించాలని, శ్రీశైలం బోర్డులో కురుబలకు తప్పక ప్రాధాన్యం ఉండాలని డిమాండ్ చేశారు. వీటి సాధన మనందరి బాధ్యత, కావున ప్రతి ఒక్క కుటుంబ సోదరుడు అనంతపురం నుంచి భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి చిరుతల విఠల్ గౌడ్, కురుబ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వశికేరి లింగమూర్తి, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణంరెడ్డి పల్లి కాటమయ్య, కార్యదర్శి వశికేరి శివ, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు పశికేరి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి డివిటి సోమశేఖర్, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు బండి కాశి విశ్వనాద్, రాగే గోపాల్, మదనపల్లి పట్టణ అధ్యక్షుడు గుడి రామాంజనేయులు , తంబాలపల్లి నియోజకవర్గం అధ్యక్షులు గుడే శ్రీనివాసులు , అనిల్ కుమార్, కురుబ గురు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలకు నెలవు సంక్రాంతి





ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఉత్తరాయణ పుణ్యకాల ఆరంభం, పాడి పంటలతో ప్రతి ఇంట సిరులు నిలువై ఉం టూ, గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువైన సంక్రాంతిని అందరూ సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, రూరల్ సీఐ శ్యామారావు కోరారు. మండల పరిధిలోని మద్దన్నగారి పల్లెలో సోమవారం భోగి పండుగ సందర్భంగా చిన్నగాని నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామీణ క్రీడల పోటీలు, ముగ్గు ల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ ఆధారంగా మన దేశంలో 80శాతం పైగా ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో జీవనం కొనసాగిస్తున్నారని, గ్రామాల్లోని కుల మతాలు కతీతంగా అన్ని వర్గాల వారు వ్యవసాయ సాగులో భాగస్వాములుగా నిలుస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం కక్షలు కార్పణ్యాలు వీడి సుఖశాంతులతో, ప్రశాంతంగా జీవించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల సంస్కృతి సంప్రదాయాలు ఆచారాలలో భాగంగా సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున నిర్వహించే ఎద్దుల బండ్ల పోటీలు, కోడి పందాలు, గాలిపటాలు ఎగురవేయడం వంటి ఆహ్లాదకరమైన ఆటలతో, బంధుమిత్రులతో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. సోదర భావానికి ఐకమత్యానికి వసుధైక కుటుంబానికి గ్రామాలు నిలువెత్తు సాక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాపయ్య, ఎస్సై ఇషాక్ భాష, నరేంద్ర యాదవ్, రామాంజనేయ యాదవ్, శంకర్ నాయక్, కృష్ణ యాదవ్, పుల్లయ్య యాదవ్, ఆంజనేయులు, సిద్దయ్య, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.